ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

WEDNESDAY 7 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 132 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 7 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 132 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు




# బీసీల రిజర్వేషన్ల బిల్లును సాధించి తీరుతాం

## సీఎం రేవంత్



న్యూఢిల్లీ, ఆగస్టు6: బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించటానికి ఇండియా కూటమి కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంత కదం తొక్కారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుకు ధర్నా చేపట్టారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చే వరకు వదలము అని నినదాలు చేశారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి.. రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. ఇంతవరకు రాష్ట్రపతి బిల్లును ఆమోదించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దుతు ఇస్తుందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ తరహాలో దేశంలోనూ జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని మోదీ, అమిత్‌షా చెప్పి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న

# వరదలు

## చిక్కుకుపోయిన యాత్రికులు



ఢిల్లీ, ఆగస్టు 6: హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి.

## సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు

# కీలక తీర్పు



న్యూఢిల్లీ, ఆగస్టు6: సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్,

# 80 మంది శిశువుల విక్రయం

**పిల్లలు లేని దంపతులతో 'సృష్టి' చెలగాటం**
**ఒక్కొక్కటిగా వెలుగులోకి డాక్టర్ నమ్రత అరాచకాలు**
**సరోగసీ పేరుతో నయవంచన**
**అడ్డగోలుగా శిశు విక్రయాలు**
**పిల్లల అంతర్రాష్ట్ర అక్రమ రవాణా ముఠాలతో లింకులు**
**రూ.25 కోట్ల దాకా 'సృష్టి' మోసాలు**
**పోలీసుల దర్యాప్తులో వెల్లడి**
**నమ్రత, ఆమె కొడుకు**
**జయంత్ కృష్ణ బ్యాంకు ఖాతాల స్తంభన**
**నమ్రతపై గైనకాలజిస్టు ఫిర్యాదు**
**8కి చేరిన 'సృష్టి' మోసాల కేసులు**



హైదరాబాద్ ఆగస్టు 6 సృష్టి ఫర్టిలిటీ మోసం కేసులో నమ్రత పాపాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. దర్యాప్తు అధికారులే నమ్రత మోసాలను చూసి అవాక్కవుతున్నారు. పిల్లలు లేని దంపతులకు టెస్ట్‌ట్యూబ్ బేబీ, సరోగసి ద్వారా పిల్లలు కలిగేలా చేస్తామని నమ్మించిన నమ్రత.. వారు సరోగసీకి ఒప్పుకొనేలా కౌన్సెలింగ్ ఇచ్చేది. ఆ తర్వాత సంబంధిత దంపతుల నుంచి సేకరించిన వీర్యం, అండాన్ని మరో మహిళ గర్భంలో పెంచుతున్నట్లు నమ్మించేది. ఇందుకోసం రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు వసూలు చేసేది. అంతటితో ఆగకుండా.. నవమాసాలు పూర్తయ్యేవరకు సరోగసి

# 11 ఏళ్లుగా భారత్‌లో పారదర్శక పాలన

## ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో కలిసి పనిచేద్దాం : మోడీ



# జయశంకర్ వల్లే ఉద్యమం సజీవం

## నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దరన్న అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో.. గద్దర్ చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబంలో పుట్టి ఇం జనీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని కొనియాడారు. పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. గద్దర్ సాంస్కృతిక, సాహితీ సేవలకు గుర్తింపుగా జూన్ 14న గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు, సినీ ప్రముఖులకు అందించామని తెలిపారు.

# 80 మంది శిశువుల విక్రయం

మహిళ ఆరోగ్యం, వైద్యం ఖర్చులు, నిర్వహణ, పోషకాహారం.. ఇలా పలు కారణాలు చెప్పి.. అదనంగా దండుకునేదని దర్యాప్తు అధికారులు గుర్తించారు. స్పెషలిస్టు డాక్టర్‌తో ఆ మహిళకు చికిత్స అందిస్తున్నామని పేర్కొంటూ.. ఓ మహిళా గైనకాలజిస్టు లెటర్‌హెడ్‌పై ప్రిస్క్రిప్షన్ రాసేవారని తేల్చారు. పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న సదరు గైనకాలజిస్టు ఫిర్యాదు చేయడం గమనార్హం..! తీరా నవమాసాలు పూర్తయ్యాక.. అంతర్రాష్ట్ర పిల్లల అక్రమ రవాణా ముఠాల నుంచి ఓ శిశువును కొనుగోలు చేసి.. సరగసీ బిడ్డ అని చెబుతూ.. ఆ దంపతులకు ఇచ్చేది. ఇలా నమ్రత ఇప్పటి వరకు 80 మంది శిశువులను సంతానం కోసం తన వద్దకు వచ్చిన దంపతులకు సరగసీ బిడ్డ అంటూ అంటగట్టినట్లు అధికారులు తేల్చారు. తాజాగా మహిళా గైనకాలజిస్టు ఇచ్చిన ఫిర్యాదుతో నమోదు చేసిన కేసుతో కలిపి.. నమ్రతపై మొత్తం 8 ఎఫ్ఐఆర్‌లు రిజిస్టర్ అయినట్లు పోలీసులు తెలిపారు.

రూ. కోట్లలో ఆర్థిక లావాదేవీలు..

పిల్లలు లేని దంపతుల నుంచి రూ. లక్షల్లో కొల్లగొట్టిన నమ్రత, ఆమె కొడుకు జయంత్ కృష్ణ సుమారు రూ.25 కోట్లు దండుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. దీంతో.. దర్యాప్తు అధికారులు సృష్టి క్లినిక్‌తోపాటు.. తల్లికొడుకుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్‌చేశారు. నమ్రత ఆర్థిక లావాదేవీలపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలకు సంబంధించిన ఏజెంట్లకు రూ.లక్షలు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. పోలీసులు త్వరలో ప్రధాన ఏజెంట్లను విచారించనున్నట్లు స్పష్టమవుతోంది.

దంపతుల్లో గుబులు

సృష్టిలో సరగసీ ద్వారా సంతానం పొందిన దంపతుల్లో ఇప్పుడు కొత్త ఆందోళన, గుబులు మొదలైనట్లు తెలుస్తోంది. సుమారు 80 మంది జీవితాలతో నమ్రత ఆటలాడినట్లు తేలడంతో "మా పిల్లలు సక్రమమేనా" అని వారు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

# జాతీయ ప్రయోజాల విషయాలో రాజీపడేది లేదు

## మా ప్రజల బాగోగులే మాకు ముఖ్యం
## విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్ 6: భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది. అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధార్ధరించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో



అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటు–న్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటి–కై–నా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ

దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# తెలంగాణ ఉద్యమ పితామహుడు

### ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా

వరంగల్,ఆగస్ట్6:తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడం ద్వారా ఆజన్మాంతం తెలంగాణ కోసం పరితపించిన ధీశాలి దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్. మన వనరులపై మనకే పూర్తి అధికారం కావాలని రావాలని గొంతెత్తి పోరాడారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం అని నిర్మొహమాటంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర

పోషించి, నీళ్లు–నిధులు–నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మికాంతారావు దంపతులకి జన్మించారు. తెలంగాణ కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోయారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం కలిగి తెలంగాణ గొంతుకను అనేక సందర్భాల్లో అనేక చోట్ల వినిపించారు. బెనారస్ యూనివర్శిటీ– నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర పక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు. పల్లె, పట్టణాలను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారు. తెలంగాణ మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకుపోయారు. అయితే తెలంగాణ ఏర్పాటును కళ్లారా చూడకుండానే జయశంకర్ సార్ క్యాన్సర్‌తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ–, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు– చేసింది. ఆయనకు తెలంగాణ తల్లి ఎప్పటికీ రుణపడి ఉంటుంది.



# జయశంకర్ వల్లే ఉద్యమం సజీవం

అలాగే.. ఉమ్మడి ఏపీలో తెలంగాణ, ప్రజలు ఏవిధం గా నష్టపోయారో గణాంకాలతో ఎప్పటికప్పు డు వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలపాటు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సర్‌దేనని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారని, సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆయన ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న
# వరదలు

ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్–సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన



హైదరాబాద్,ఆగస్ట్6: అల్లు అర్జున్ పుష్ప–2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు–ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు–డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

# 11 ఏళ్లుగా భారత్‌లో పారదర్శక పాలన

న్యూఢిల్లీ, ఆగస్టు 6: గత 11 ఏళ్లుగా భారత్‌లో పౌరులే కేంద్రంగా పారదర్శక పాలన సాగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. ప్రస్తుత సమస్యలను భవిష్యత్ తరాలకు వదిలివేయబోమని, దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో కలిసి పనిచేద్దామని మోదీ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే లక్ష్యంతో నిర్మిస్తోన్న కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ 10 భవనాల్లో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవనాలన్నీ పూర్తయితే ఏడాదికి రూ.1500 కోట్లు అద్దె రూపంలో మిగులుతాయని ప్రధాని చెప్పారు. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ 10 భవనాల్లో కర్తవ్య భవన్–3లో కేంద్ర హోం, విదేశాంగ, గ్రామీణాభివృద్ధి, పరిశ్రమలు, పెట్రోలియం శాఖల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపల్ సైంటిఫిక్ సలహాదారు కార్యాలయం కూడా ఏర్పాటు చేస్తారు.

# మోదీ ని గద్దె దింపే వరకు పోరాటం.

## ఢిల్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం ధర్నా. టీపీసీసీ సెక్రటరీ, వరంగల్ జిల్లా మైనార్టీ విభాగ అధ్యక్షులు మహ్మద్ అయూబ్.







ఢిల్లీ / ఆగస్టు 6/ అక్షరం న్యూస్ – :
బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని తమ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ వెనుకబడిన వర్గాల ప్రజలు సమర్థిస్తున్నారని టీపీసీసీ సెక్రటరీ, వరంగల్ జిల్లా మైనార్టీ విభాగ అధ్యక్షులు మహ్మద్ అయూబ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టినా 42% బీసీ లా రిజర్వేషన్ సాధించ్చుటకై కొండ దంపతుల సూచనమేరకు చలో ఢిల్లీ కార్యక్రమంలో ఢిల్లీ లోనీ జంతర్ మంతర్ వద్ద జరిగిన రిజర్వేషన్ ధర్నా కార్యక్రమంలో పాల్గన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అయూబ్ ఢిల్లీలో జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఆమోదంపై జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలతో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో చేపట్టిన ధర్నాతో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు వణుకు మొదలైందని, కావాలనే బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ లు చేద్దామంటే ముస్లింల పేరుతో మత విద్వేషాలు చేస్తూ బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని టీపీసీసీ సెక్రటరీ, వరంగల్ జిల్లా మైనార్టీ విభాగ అధ్యక్షులు మహ్మద్ అయూబ్ ధ్వజమెత్తారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ఆగష్టు 06 అక్షరం న్యూస్:**
ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళ్లు అర్పించారు అ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవిగా ఎప్పటికీ నిలుస్తాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సేవలకు గౌరవంగా ఒక విశ్వవిద్యాలయానికి, ఒక జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరు పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయన ఆశయాలను తెలుసుకొని ఆ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఆచార్య జయశంకర్ తన విద్యా జీవితం మొత్తాన్ని తెలంగాణ హక్కుల కోసం అంకితం చేసారని విద్యావేత్తగా, పరిశోధకుడిగా, ఉద్యమ నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలిసి నడవాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని నామ తన సందేశంలో తెలిపారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం. ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 06(అక్షరం న్యూస్)
ఓదెల మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ యాదిలో మనమందరం పైనిద్దామని జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని విశ్వబ్రాహ్మణులంతా జయశంకర్ ఆశలను కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలి అమరుడైన శ్రీకాంత్ చారి. గత పది ఏళ్ల ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. విశ్వబ్రాహ్మణులు త్యాగశీలులు అని కొనియాడారు ప్రజా ప్రభుత్వంలోనైనా విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి నాగలమల్యాల లక్ష్మణాచారి, రవీంద్ర చారి,మాటూరి శంకరాచారి . జయంతి నివాళులు అర్పించిన వారిలో బోడకుంట బాలరాజు, పల్కపాటి రాజేశం, గోపతి మల్లయ్య, నాగపురి కనకయ్య, ఆసంశెట్టి కృష్ణ, హెూటల్ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికై నేడు నిరసన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 ఆగష్టు/ అక్షరం న్యూస్ :**
ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో గురువారం రోజున కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్లలో ఉద్యోగులంద రూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేయాల్సిందిగా ఉద్యోగులను కోరడమైనది, ఈ సందర్భంగా రజాక్ ఏరియా వర్క్ షాప్ లో పాల్గొని ఉద్యోగులతో మాట్లాడుతూ కార్మికు లు అనేక సమస్యలతో సతమతమవుతు న్నారు.ముఖ్యంగా ఈ సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నది ముఖ్యంగా మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలి. గత మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందనీ ఐఎన్టియుసి భావిస్తున్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి బోర్డు నిర్వహించాలని కోరుతున్నాం,అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్ మరియు ఈపి ఆప రేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం,ఎన్నో ఏళ్ల నాటి సొంతిం టి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,కార్మికుడి సంవ త్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నది అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరుతున్నాం,
సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నాం. ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనం. ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం,ఏరియాలో చాలా కోటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన కోటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నం దున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని కోరుతున్నాము,ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం,ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలని కోరుతున్నాం,వివిధ కార ణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం,విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నందున కార్మికు లు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందు న లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు మరియు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్ మరియు రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మెంగాని అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి,యాకుబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, రాజయ్య, అలీ బేగ్, చంద్రశేఖర్, జివిఎల్ శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, నరేష్ ,సమ్మయ్య, కిరణ్ కుమార్, అల్తాఫ్, కొప్పుల కుమార్, కాజా పాషా, సలగంటి శ్రీనివాస్, రాజారామ్, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నకొండ లోని వ్యవసాయ భావిలోగుర్తు తెలియని వ్యక్తి మృత దేహం



చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 06 (అక్షరం న్యూస్)

బుధవారం రోజున ఉదయం చొప్పదండి మండలం ఆర్నకొండ శివారులో గల వ్యవసాయ బావిలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి శవం తేలుతూ కనిపించిందని చొప్పదండి పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలలో ఇట్టి వ్యక్తి కి సుమారు నలభై నుండి నలభై ఐదు సంవత్సరాలు వయస్సు ఉండి, ఒంటిపై బిస్కెట్ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని,ఎడమ చేతికి ఓం సింబల్ కల ఆరంజ్ రంగు దారం కలదని,ఇట్టి విషయం పై ఆర్నకొండ పంచాయితీ సెక్రటరీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు.ఇట్టి వ్యక్తి వివరాలు తెలిసిన వారు కింద తెలిపిన పోలీసులు అధికారుల కి సమాచారం అందించగలరరు.ఎస్సై చొప్పదండి,8712670766, సీఐ చొప్పదండి, 8712670721 నంబర్ లకు తెలియచేయగలరని పోలేసులు తెలిపారు.

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /6 అగస్ట్/ అక్షరం న్యూస్:**
ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్ధం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.
ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు.మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన బతకంతా తెలంగాణకే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /6 అగస్ట్/ అక్షరం న్యూస్ : తెలంగాణ స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్ అజెండాను వదలలేదు. తెలంగాణే శ్వాసగా.. తెలంగాణే ధ్యాసగా.. తెలంగాణ లక్ష్యంగా బతికారు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంకు బాపన అనుదీప్ అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ సార్ 91వ జయంతి కార్యక్రమాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏరియా రుద్రంపూర్ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఉన్న జయశంకర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.....ఉద్యమకారుడి నుంచి మహెూపాధ్యాయుడి దాకా.. ఎన్ని ఆటు పోట్లు ఎదురొచ్చినా.. ఎన్నెన్నో కుట్రల కత్తులు దూసినా..వెన్ను చూపలేదు. వెనకడుగు వేయలేదు.
ఒంటరైనా తన గళం విప్పారు. ఎలుగెత్తిన నినాదం ఆపలేదు. . కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. సాకారం అయ్యేదాకా బతికించారు.. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. స్వరాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిది. తన జీవితం అంకితం చేసిన పోరాట యోధుడు. ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రజలను ముందుకు నడిపారు. తెలంగాణ రాష్ట్ర కళ సహకారంలో ఆయన పాత్ర మరువలేనిది మర్చిపోలేని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్య, బావు సతీష్, మొహమ్మద్ మునవర్, గూడెల్లి ముఖేష్, మాచర్ల ప్రదీప్, మంద జయరాజు,ఎన్. డి. రవితేజ, పవన్, సిపిఐ పార్టీ రుద్రంపూర్ పార్టీ సెక్రెటరీ తోటరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ ఉమర్, నిమ్మల సాగర్, మొహమ్మద్ అజీజ్ ఖాన్, జయం ఆఫీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మూగజీవాలు, పాడిపశువుల ఆరోగ్య సంరక్షణ లో పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి





### ఖమ్మం రాపర్తినగర్ లోని ప్రభుత్వ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ఆగష్టు 06 అక్షరం న్యూస్:**

మూగజీవాలకు వైద్యులు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని, పశు వైద్యానికి అవసరమయ్యే మందుల కొరత రానివ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్ రాపర్తినగర్ లోని ప్రభుత్వ జిల్లా పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశు వైద్యశాలలో ఉన్నటువంటి మందులు, స్కానింగ్ రూం, శస్త్రచికిత్సల థియేటర్, ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున మూగజీవాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించాలని తెలిపారు. పశు వైద్యానికి అవసరమైన మందుల కొరత రాకుండా, ఉన్నటువంటి మందులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు.

పశువైద్యులు నూతన వైద్య సేవలతో కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పశువుల ఆరోగ్యాలను సంరక్షించాలని అన్నారు. పశువైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. వి. శ్రీనివాసరావు, సీనియర్ వైద్యులు డా. కె. కిషోర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన విద్యకు ప్రిన్సిపాల్‌లు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ఆగష్టు 06 అక్షరం న్యూస్:**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల కళాశాల, పాఠశాలలు, ఈఎంఆర్ఎస్, డిగ్రీ, ఎస్ఓఈ, సిఓఈ కళాశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ లు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్ల ప్రిన్సిపాల్ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా గిరిజన సంక్షేమశాఖ ఇన్స్ ట్యూషన్ లో విద్యార్థులకు సరఫరా చేసే ఆహారం విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, మన ఇన్స్ ట్యూషన్ లలో చదివే గిరిజన విద్యార్థులు చాలా బీదవారని, తల్లిదండ్రులను వదిలేసి మిమ్మల్ని తల్లిదండ్రులుగా భావించి వారి భవిష్యత్తు అంతా మీ మీదనే వదిలేసి చదువుకుంటున్నారని అటువంటి విద్యార్థుల ఆహార పానీయాలు, ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే మీ ఆధీనంలో ఉన్న ఏఎన్ఎం తో చికిత్సలు చేయించి మూడు రోజులు దాటింది. అంటే మాత్రం వెంటనే మీ దగ్గరలో ఉన్న పిహెచ్ సికి తీసుకొని పోయి వైద్య పరీక్షలు చేయించాలని, ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పిల్లల ఆరోగ్య విషయంలో మరియు ఇన్స్ ట్యూషన్ లలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు విషపూరితమైన కీటకాలు సంచరిస్తూ ఉంటాయని, అందుకు పరిసరాలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ప్రిన్సిపాల్ వార్డెన్ సిబ్బంది క్వార్టర్స్ లో ఉండే ఫ్యామిలీస్ పిల్లలందరూ కలిసి ఒక శ్రమదానం రూపంలో పనులు చేసుకుంటే పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంటాయని అన్నారు. ప్రత్యేకించి పిల్లలతో మాత్రం పనులు చేయించకూడదని అన్నారు. కొన్ని ఇన్స్ ట్యూషన్ లలో సిబ్బంది ఆధిపత్యం కోసం ఇటువంటి పరిణామాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చిందని, ఎవరిని ఉపేక్షించమని పిల్లల చదువు విషయంలో మాత్రం అందరూ సమానంగా పనిచేయాలని అన్నారు. ఇన్స్ ట్యూషన్ లో ఇటువంటి పరిణామాలు జరగడం వలన పిల్లల యొక్క చదువు సక్రమంగా జరగదని అన్నారు. ఏదైనా ఇన్స్ ట్యూషన్ లో మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారం వడ్డించకపోతే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇన్స్ ట్యూషన్ లో ప్రిన్సిపాల్ ప్రత్యేక బాధ్యత వహించాలని, వార్డెన్ సిబ్బంది అందరూ ఐకమత్యంగా ఉండి పిల్లలకు వడ్డించే ఆహారంలో అల్పాహారం నుంచి మొదలుకొని మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ వరకు ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున నియమించి పిల్లలకు వడ్డించే ఆహారాన్ని ముందుగా వారు తిన్న తర్వాత సర్టిఫై చేసిన 15 నిమిషాలకి పిల్లలకు పెట్టాలని, అయినా పిల్లలు అస్వస్థతకు గురి అయినట్టు నా దృష్టికి వస్తే సర్టిఫై చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు. ప్రతిరోజు వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి,వంట పాత్రలు,వంటగది, డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఏజెన్సీల ద్వారా సరఫరా చేసే కూరగాయలు మరియు జిసిసి ద్వారా సరఫరా చేసే బియ్యం పప్పులు, ఉప్పులు, పల్లి పట్టి నాణ్యతగా ఉన్నవి తీసుకోవాలని, నాసిరకంగా ఉన్నట్టు తెలిస్తే వెంటనే ఆర్సిఓకి తెలియజేయాలని అన్నారు. ఇనిస్టిషన్లో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే తప్పకుండా చేయిస్తామని, కొన్ని ఇన్స్టిట్యూషన్లలో మంచినీటి సమస్య కోతుల బెడద ఉన్నట్టు తెలిసిందని, గ్రామపంచాయతీ వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా చూస్తానని అన్నారు. ప్రిన్సిపాల్, వార్డెన్ ఉపాధ్యాయులు సిబ్బంది మరియు ఏఎన్ఎంతో సహా అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం ఆశ్రమ పాఠశాలల కంటే గురుకుల పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలు చాలా నిరాశ కలిగించాయని ఈ సంవత్సరం అలా జరగకుండా పదో తరగతి సబ్జెక్టులో వెనుకపడ్డ పిల్లలను ప్రత్యేకంగా తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నైట్ స్టడీస్ తప్పనిసరిగా జరగాలని, గత సంవత్సరం కెరీర్ గైడెన్స్ పై పిల్లలకు వివిధ శాఖల అధికారులతో అవగాహన కల్పించడం జరిగిందని, చాలావరకు పిల్లలు అవగాహన పెంచుకున్నారని, సంవత్సరం 8, 9, 10వ తరగతి పిల్లలకు నెలకి రెండవ శుక్రవారం మరియు నాలుగో శుక్రవారం తప్పనిసరిగా ఏదో ఒక శాఖ నుండి ఒక అధికారిని పిలిపించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం అరుణకుమారి వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం ఉన్న యువతకు ఏటిసి కోర్సులతో ఉపాధి భరోసా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు**

**నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ**

**టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ఆగష్టు 06 అక్షరం న్యూస్:**

యువతకు ఏటిసి కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న

అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్టు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్,

ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై

పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏటీసీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్

కావాలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 06 అక్షరం న్యూస్:**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది తుమ్మల



ఖమ్మం జిల్లా/ 6 ఆగస్టు/ అక్షరం న్యూస్: సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తుమ్మల అన్నారు.పినపాక నియోజకవర్గం మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి వారి మృతి సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్యగారు ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

## – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**ఖమ్మం ఆగష్టు 06 అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి మరియు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ గుడిని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ కే ప్రసన్న రాణి,జాటోతు హరీష్ నాయక్



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపల్ కమిషనర్ కే. ప్రసన్న రాణి ఈ నెల 10 న జరగబోయే ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా ముత్యాలమ్మ గుడిని సందర్శించి కొబ్బరికాయ కొట్టి కేసముద్రం మున్సిపల్ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించి,సిబ్బంది కి గుడి చుట్టు శుభ్రంగా ఉంచాలని 10 న ఆదివారం పోతురాజు వేషాలతో శివశక్తులతో కళాకారులతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్,ముత్యాల శివకుమార్,మాజీ వార్డ్ మెంబర్ బాలునాయక్, బాదావత్ సుమన్ మున్సిపల్ వార్డ్ ఆఫిసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సెంటినరీకాలనీలో ఘనంగా ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 06 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలోని సెంటినరీకాలనీ అమరవీరుల స్తూపం వద్ద ప్రొ. జయశంకర్ 91వ జయంతి వేడుకలు బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ ఎంపీటీసీలు ధర్మల రాజసంపత్, మేడగొని రాజన్న, మద్దెల ఓదెలు, వేగోలపు భానుగౌడ్, రొడ్డ శ్రీనివాస్, నాయకులు చెల్కల జవహర్, బుద్దె ఉదయ్, శ్రీనివాస్ రెడ్డి వేగోలపు మల్లయ్య, దామెర శ్రీనివాస్, ఆసం తిరుపతి, బత్తిని ప్రశాంత్, గిటుకు శ్రీనివాస్, మాచిడి సమ్మయ్య, బండి శ్యామ్, పూర్ణచందర్, గంధం మల్లేష్, ఆసం రాము, బొంకూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఆచార్య జయశంకర్ జయంతి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఆర్ . ఓ ఆంజనేయులు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.
వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన అవగాహనా పర్యటనలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది , మెప్మా అమృత మిత్రలు మల్కాపూర్ ఎఫ్ ఎస్ టి పి ( ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ) సందర్శించారు. ప్లాంట్ నిర్వాహకులు మల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసే విధానాలను వివరించారు . కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక భాగంగా ముబారక్ నగర్ లో పిచ్చి చెట్లు తొలగించారు. సప్తగిరి కాలనీ తో పాటు పలు డివిజన్ లలో మొక్కలు నాటారు . మార్కండేయ కాలనీ లోని ఆస్తి పన్ను మధింపు చేయడం , సవరించడంలో భాగంగా భవనాల కొలతలు నమోదు చేసుకున్నారు . రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఆర్ ఐ శంకర్ రావు , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో విక్టరీ ఫ్యాషన్ టెక్నాలజీ ఎన్టీపీసీ జ్యోతినగర్ లో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విక్టరీ ఇన్స్టిట్యూట్ యజమానులు శ్రీమతి. వరలక్ష్మి, అధ్యాపకులు శ్రీమతి శ్రీజ, అనూష మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ ప్రజా సమస్యల కొరకు పాటుపడతా

## – రామగిరి లావణ్య నాగరాజు

**కామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 06 అక్షరం న్యూస్:**
కష్టసుఖాల్లో ప్రజలతో మమేకమై వారి బాగోగులు చూసుకోవడమే తమ లక్ష్యం అని రామగిరి మండలం ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలోని బీసీ కాలనీలో బోరు మోటర్ పూర్తిగా కాలిపోవడంతో గ్రామస్తులు లావణ్య నాగరాజు ను కాలిపోయిన మోటార్స్ స్థానంలో నూతన మోటారు కొనివ్వాలని కోరడంతో నూతన మోటర్ తీసుకువచ్చి బిగింప చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఏ రాత్రైనా పగలైనా విషయం తెలిస్తే వారిని ఆదుకునే బాధ్యత మాపై ఉందని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం మహా పుణ్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని తాను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధిలో భాగస్వామి నైతాలని పేర్కొన్నారు. మోటార్ బిగించి నీటి సమస్యను తీర్చిన రామగిరి లావణ్య నాగరాజు లకు ఆ వాడ ప్రజలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు



## మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన వోలం శీను

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :**
–ఢిల్లీలోని బుధవారం ఓలం శీను రైల్ బావన్లో మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని కేసముద్రంలో అండర్ బ్రిడ్జ్ శాంక్షన్ చేసినందుకు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలుపుతూ మూడో లైన్ వైపు ప్లాట్ఫామ్ కోచ్ డిస్పే బోర్డు గతంలో అడిగిన రైళ్లు హల్ట్ గురుంచి తెలియచేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారిని పిలిచి త్వరగా నిర్ణయం తీసుకోమని తెలిపారు.ముఖ్యంగా అప్ పద్మావతి, మణుగూరు అప్, డౌన్ గురించి తప్పనిసరిగా కావాలని ఈ సందర్భంగా కోరారు.



## పోతన కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ మహాకవి పోతన కాలనీలో సింగరేణి యాజమాన్యం ఇటీవల నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ లో పనిచేయుటకు భూ నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యతగా గుర్తించి స్థానికులకే కమ్యూనిటీ హాల్ మరియు పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పించాలని 20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వేరే ప్రాంతానికి చెందిన బయటి వారికి డబ్బులు తీసుకొని ఉపాధి కల్పిస్తున్నారని, దీనివల్ల ఇప్పటికే భూములు కోల్పోయి ఉపాధి లేక రోడ్డున పడ్డ స్థానికులకు ఉపాధి కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని అందుకు తాము నిరసనగా ఈరోజు పనులను బహిష్కరించాలని మరియు తమకు మద్దతు తెలుపాలని కోరుతున్నామని పోతన కాలనీ లో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్టు వర్కర్స్ ను అక్కడ నుంచి పంపించి వేసినారు. ఇదే విషయమై తాము గతం లో స్థానిక జిఎం ను సంప్రదించగా లోకల్ వారికే ప్రాధాన్యత ఇస్తామని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి ఇపుడు స్పందించడం లేదని, ఇట్టి విషయం లో తగిన చర్యలు తీసుకోకుంటే కమ్యూనిటీ హాల్ మరియు పార్క్ గేట్ లకు రేపు తాళాలు వేసి మరింత మందితో ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో 20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రెసిడెంట్ సిద్ధ రజిత మహిళా యూత్ ప్రసిడెంట్ కోట శ్రీజ మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన కాంగ్రెస్ పార్టీ ధర్నాలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బుధవారం కాంగ్రెస్ పార్టీ భారీ ధర్నా నిర్వహించింది. బహుజన హక్కుల కోసం జరిగిన ఈ మహాధర్నాలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ ధర్నాలో రామగుండం శాసనసభ్యుడు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. బీసీలకు రాజ కీయ రిజర్వేషన్లు కల్పించి పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రాతినిధ్యం పెంచాలని డిమాండ్ చేశారు. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇండియా కూటమి ఎంపీలు పాల్గొన్నారు.దేశ రాజధానిలో బీసీల హక్కుల కోసం జరిగిన ఈ మహాధర్నా చారిత్రాత్మక ఘటనగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

# అభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు ధన్యవాదాలు

## పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 06 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మజీద్ నుండి అమర్ నగర్ వరకు జరుగుతున్న బిటి రోడ్డు పనులను ఇంజనీరింగ్ పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అధికారులతో పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో దాదాపు 33 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు నిర్మించడం అలాగే దేవిడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం, శంకర్ గంజ్ నుండి జెండా చౌరస్తా వరకు మరియు జెండా చౌరస్తా నుండి శుభాష్ విగ్రహం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి చేసుకోవడం జరిగింది అని అలాగే పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ వారికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్ తరుపున మరియు పట్టణ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు బండి అనిల్ కుమార్,వాణి, రాముడు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# దేశ రాజకీయాల్లో గేమ్ చేంజర్‌గా తెలంగాణ కులగణన

## అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాల్లో సమాన వాటా దిశగా భవిష్యత్ రాజకీయాలు

## ఢిల్లీ బీసీ పోరుబాటకు భారీ ఎత్తున బయలుదేరిన బీసీ రాజ్యాధికార సమితి నాయకులు




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :-**
తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధనకు అవసరమైన రాజ్యాంగ సవరణ తెలంగాణ బీసీ బిల్లుల అమోదం కొరకై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకు పెద్ద ఎత్తున బిసి రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం, బీసీలకు సామాజిక న్యాయం సాధనతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.దేశంలోని ప్రధాన పార్టీలు వారి వారి రాజకీయ జెండాలను పక్కనపెట్టి సామాజిక న్యాయ సాధన ఎజెండాను ఎత్తుకోవాల్సిన అనివార్యత సృష్టించడంలో బీసీ రాజ్యాధికార సమితి కీలక పాత్రను పోషించిందని బిసి రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ రాచర్ల రాములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేందర్, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర యువ నాయకులు సాయి కిరణ్ పొడకంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :**
-ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని, కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.డి. రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అధ్యాపకుల సమన్వయంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, మైసయ్య, రాజు, యాదగిరి, ప్రవీణ్,మున్ని, డా. రమేష్, రమాదేవి, మంజుల, రవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను గౌరవపూర్వకంగా స్మరించుకున్నారు.కళాశాల ప్రాంగణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యాపకులు ఆయన సేవలపై ప్రసంగాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి పట్ల గౌరవభావన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

# అపర మేధావి ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 06 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలం లోని పెద్దకొమిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి. రామగిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రొఫెసర్. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ అపర మేధావి ప్రొఫెసర్ జయశంకర్ కేవలం ఉద్యమ నాయకుడు కాదు తెలంగాణ రాష్ట్రాన్ని బడుగు బలహీన వర్గాలకు దిక్సూచి లాంటి వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో దృఢ సంకల్పంతో పనిచేసిన మేధోసంపతి కల్లా ఒక బిసి మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్ తో పాటు కారోబారి పోలోజు సత్యనారాయణ చారి మాసి వార్డ్ మెంబర్. పలకల లావణ్య . రామ్ రెడ్డి పబ్బ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు డైరీలు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :**
-తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం (టీఎన్జీఓ) అనుబంధం అద్వర్యం లో వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా బుధవారం కల్వల గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాల,మండల పరిషత్ పాఠశాల లోని విద్యార్థులకు కేసముద్రం మండల మార్కెట్ కమిటి చైర్మన్ గంటా సంజీవ రెడ్డి,మరియు రవాణా డైరెక్టర్ రావుల మురళి చేతులా మీద గా డైరి లు పంపిని చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమము లో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జెఎసి కార్యదర్శి కందిపాటి నాగరాజు,బొడ్డు మల్లేష్, అరెపు నవీన్ మరియు టీచర్స్,గ్రామ పెద్దలు గండి శ్రీను,బాలకృష్ణ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు

### - ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### - ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 06 అక్షరం న్యూస్**
ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం ఉదయం 9 గంటలకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునారవృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఆసుపత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుధ్య సేవలు కూడా ఉండాలని, దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయూష్ ఆసుపత్రి విభాగం పరిశీలించిన కలెక్టర్ రోగులతో అందుతున్న వైద్య సేవలు గురించి చర్చించారు. ఆయూష్ ఆసుపత్రిలో నెల రోజులకు అవసరమైన మందులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బీఎస్పీని బలోపేతం చేయాలి

## బీఎస్పీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన నేతలు



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 06 అక్షరం న్యూస్**
బహుజన సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లిలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల,సెక్టార్,బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు.అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే,వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి,వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగష్టు-06(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రం లోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల లో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ భావ జాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జయశంకర్ జీవిత విశేషాలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కై ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. నీతి నిజాయితీ నిరాడంబరత నిబద్ధత సమయపాలన కార్యశూరత వంటి మంచి లక్షణాలను ఆయన స్ఫూర్తితో విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు,శ్రీమతి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సర్ త్యాగం చిరస్మరణీయం

### - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 06 అక్షరం న్యూస్**
ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి పురస్కరించుకుని బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో వారి త్యాగం చిరస్మరణీయమని తెలుగు, ఇంగ్లీషు,హిందీ, ఉర్దూ,భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# నూతన ధర్మకర్తగా నియమితులైన రవి గౌడ్ సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి ఆగష్టు 06(అక్షరం న్యూస్)**
ఓదల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం ధర్మకర్తగా నియమితులైన ఓదెల గ్రామానికి చెందిన గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు నాగపురి రవి గౌడ్ ను మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ధర్మకర్తగా నియమితులైన రవి గౌడ్ నీ శాలువాతోసన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పలువురు గౌడ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్ రెడ్డి తో పాటు జాంగిరి అంజి గౌడ్ వెంకటేష్ గౌడ్ ఐలు స్వామి గౌడ్ మరియు గౌడ సంఘం నాయకుడు పాల్గొన్నారు

# ప్రేమ్ కుమార్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**ఓదెల/ పెద్దపల్లి ఆగష్టు 06(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం లోని పోత్కపల్లి గ్రామానికి చెందిన రిపోర్టర్ గౌడ్ కుమారుడు ప్రేమ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పోత్కపల్లి మండల పరిషత్ పాఠశాలలో చదువుకునే 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పుట్టినరోజు సంబరాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ ఆళ్ళ సుమన్ రెడ్డి,స్కూల్ ఛైర్మెన్ మమత మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## జయశంకర్ గారి చిత్రపటం ముందు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విశ్వకర్మలు



**పెద్దపల్లి మండలం రూరల్ (ప్రతినిధి) ఆగస్టు 6 అక్షరం న్యూస్**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో విశ్వకర్మలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విశ్వకర్మలంతా ఒకచోట చేరి, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మల పెద్దలు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ గారు చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కులస్తులు, వేల్పురి ఆనందం, పెద్దపల్లి రవి, వేల్పూరి సత్యనారాయణ, పెద్దపల్లి ముత్తయ్య, శ్రీ రామోజీల నరసింహ చారి, శ్రీ రామోజీల శంకరయ్య, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

### – బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )**

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయా లని రాజన్న సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జె ల్ల వెంకటస్వామి అన్నారు బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం లో ఆయన వేడుకలు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలు పెరుగని పోరాటం సాగించి ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ త్యాగం చిరస్మరణీయమని అన్నారు తెలంగాణ జాతి పిత , తెలంగాణ సిద్ధాంత కర్త , తన జీవిత కాలంలో తెలంగాణ ఉద్యమం నిర్మాణంలో నీళ్లు, నిధులు,నియామకాలు విషయంలో సుధీర్ఘ వివరణాత్మకంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి ఉద్యమ నిర్మాణానికి సర్వ శక్తులు ఒడ్డీ తెలంగాణ ఆవిర్భావానికి బాటలు వేసారన్నారు ఈ కార్యక్రమం లో బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్దే బీజేపీ లక్ష్యం

### – బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్ల రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-06(అక్షరం న్యూస్)**



గ్రామాల అభివృద్దే బీజేపీ లక్ష్యం అని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి అన్నారు బుధవారం ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడప కు బీజేపీ సంక్షేమ పథకాలు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల ప్రవేశ పెట్టడం జరిగింది అని ప్రజల కు వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడి భారత్యీ జనతా పార్టీ కి ఓటు వేసి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి బిజెపి ముస్తాబాద్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి బాద నరేష్ పుట్ట అమర్ నాగరాజ్ పరశు రాములు రాజు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 06 అక్షరం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. లితెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమలు బాబోయ్ దోమలు...

## పారిశుధ్యం బాగున్నా..... తప్పని దోమల బెడద..

### గ్రామాల్లో దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజలు


### దోమలకు ఆవాసంగా డ్రైనేజీ కాలువలు. .. సీజనల్ వ్యాధులు ప్రబలుతాయేమోనని భయాందోళనలలో ప్రజలు..

### ప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు.?



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగష్టు-06(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలంలోని గ్రామాల్లో దోమల విజృంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకో లేకపోతున్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముస్తాబాద్ మండలంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు డ్రైనేజీ కాలువలు పొంగి రోడ్ల పైన వర్షపు నీరు, డ్రైనేజీ నీరు చేరి దోమలకు ఆవాసాలుగా మారాయి .దోమల స్వైర విహారం ఎక్కువైందని, గ్రామాల్లో దోమల బెడద పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉదయం, రాత్రి జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ఆపై వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. జనం నానా అవస్థలు పడుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.



దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. గ్రామాల్లోని డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండి, దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది. గతం తో పోలిస్తే ..గతంతో పోలిస్తే ముస్తాబాద్ మండల వ్యాప్తంగా పారిశుధ్యం మెరుగ్గా ఉన్నా దోమలు బెడద తప్పడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతా ల్లో నీరు నిల్వ చేరడంతో మురికికూపాలుగా మారాయి. జనావాసాల మధ్య పందుల సంచరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సైడు కాలువలు అభివృద్ధి చెందకపోవడంతో కాలువల్లో మురుగు నిల్వ చేరి దోమలు పెరుగుతున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ చేపడుతున్నా, ఆశించిన మేరక ఫాగింగ్ యంత్రాలు లేకపోవడంతో దోమలు పెరిగిపోయాయి

**అధికారులు స్పందించాలి..** గ్రామలలో దోమలు విజృంభిస్తుండడంతో డ్రైనేజీ కాలువల వద్ద పిచికారీ, ఫాగింగ్ చేసి, దోమలను అరికట్టాలని, సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు విపరీతంగా వస్తున్నా యని సాయంత్రం వేళలలో ఫాగింగ్ చేయాలని, అధికారులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు

## కల్వాల మోడల్ స్కూల్లో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు :సిఐ సర్వయ్య



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :**

-కల్వాల మోడల్ స్కూల్ నందు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధి కేసముద్రం సీఐ సర్వయ్య మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ మోసం బాగా జరుగుతున్నాయి. ఎవరికి ఓటిపి చెప్పవద్దు చిన్న చిన్న లోన్స్ యాప్ ద్వారా తీసుకోకూడదు ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్ లో వాట్సాప్ లో డీపీగా మీ ఫోటోలు పెట్టకూడదు అని సూచించారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు సంపాదించాలి గురువులకు మీ తల్లిదండ్రులకు పేరు తెప్పించాలి అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్,నరేష్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య,కృష్ణ, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్,చంద్రశేఖర్,సోమయ్య, సురేందర్,నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిపి,కార్యాలయం ముందు ధర్నా

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 6/అక్షరం న్యూస్ :-ం**



తాళ్లపూస పల్లి గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి,మాదాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడమైనది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాలువలు శుభ్రం చేయాలని, తీసిన చెత్తను వెంటనే తొలగించాలని,సైడు కాలువల వెంబడి గడ్డిని,పిచ్చి మొక్కలను తొలగించి సైడ్ కాలువల వెంబడి దోమల మందు బీజింగ్ పౌడర్ చల్లాలని,మురుగు నీరు నిల్వ ఉన్నచోట్ల దూలమందు పిచికారి చేయాలని,అదే విధంగా గ్రామంలో వీధిలైట్లు వెలగనిచోట్ల తక్షణమే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి కి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అధికారికి ఇవ్వడ మైనది. ఈ కార్యక్రమంలో తులసి మొగ్గ శేఖర్,జాన్ పాటి జ్యోతి, గంద్రకోట స్వప్న,కల్పన మేకల చిన్న లక్ష్మి,గుర్రాల అనూష ,దొంతర బోయిన సరిత ,పొన్నాల జ్యోతి ,తులసి మొగ్గ కవిత ,మండల రామస్వామి, భద్రమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# వానకాలంలో ఉక్కపోత..

**భగ్గుమంటున్న ఎండలు -పెరిగిన ఫ్యాన్లు, ఏసీల వాడకం**

**గాలిలో తేమశాతం అధికమవడమే కారణం**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగష్టు-06(అక్షరం న్యూస్)**

విపరీత కాలం అంటే ఇదేనేమో.. వానాకాలంలో వేసవిని తలపించేలా ఎండలు మండిపోతున్నాయి గత సంవత్సరం వేసవి కాలంలో మాదిరిగా ఎండలు కాయడంతో జనాలు అల్లాడిపోతున్నారు. వానకాలంలోనూ ఎండలు భగ్గుమంటున్నాయి. ఒకవైపు వర్షాలు కురుస్తున్నా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయ్యింది. ఎండ వేడిమితో ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. ఫ్యాన్లు, ఏసీల కింద కూర్చోనిదే ఉండలేని పరిస్థితి. బయట తిరిగి పనులు చేసుకునే వారికి చెమటలు కక్కుతున్నాయి. ఫ్యాన్లు తిరుగుతున్నా ఉపశమనం కలగడం లేదు. రాత్రివేళల్లో సైతం ఫ్యాన్‌గాలి సరిపోవడం లేదు. మరోవైపు దోమల బెడద ఎక్కువైంది. వాతావరణంలో తేమ 55 నుంచి 95 శాతం ఉండడమే దీనికి కారణమని నిపుణులు పేర్కొంటున్నారు.





రైతుల ఆవేదన.. వాతావరణ సమతుల్యత లోపించడంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఎండల తీవ్రతకు వరి నాట్లు పుంజుకోవడం లేదు. వేసిన నాట్లు కూడా అక్కడక్కడా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు

పెరిగిన విద్యుత్ వినియోగం.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వర్షాకాలంలోనూ వేసవిని తలపిస్తూ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి..వర్షాలు లేక ముసురు పట్టక భూతాపం కొనసాగుతుంది. జిల్లా మొత్తం లో జూలైలో లోటు వర్షపాతం నమోదు అయింది. ఆగస్టు ప్రారంభమైన జిల్లా మొత్తంలో పగలు రాత్రి తేడా లేకుండా అత్యంత వేడి వాతావరణం నమోదు అవుతుంది. వ్యవసాయం పంటల సాగుకు విద్యుత్ వినియోగం పెరుగుతూ వస్తుంది. దీంతో గృహ, వాణిజ్యం తో పాటు వ్యవసాయ విద్యుత్ డిమాండ్ భారీగా ఉంటుంది. వర్షాల తో చల్లటి వాతావరణం ఉండవలసిన సమయంలో నివాసాలు, వాణిజ్య ప్రాంతాల్లో ఏసీలు, కూలర్లను వినియోగిస్తున్నారు. వర్షాలకు పలు రకాల పంటల సాగు చేశారు ముమ్మురంగా వరి నాట్లు వేస్తున్నారు. వీటికి తడులు పెట్టేందుకు రైతన్నలు విద్యుత్ అధికంగా వినియోగిస్తున్నారు వ్యవసాయ విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో విద్యుత్ ఉపకేంద్రాలపై ఒత్తిడి పెరుగుతుంది



# యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులతో ప్రయోజనమెంత?




యాడ్-ఆన్ క్రెడిట్ కార్డుల వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలూ ఉంటాయి. వాటిని ఎలా వాడుతున్నామనే దానిపై అది ఆధారపడి ఉంటుంది.ప్రైమరీ క్రెడిట్ కార్డు ప్రయోజనాలను కుటుంబంలోని ఇతర సభ్యులకూ అందించేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్రను మెరుగుపర్చుకోవచ్చు. కొత్తవారికి, పరిమిత యాక్సెస్ ఉన్న వాళ్లకు క్రెడిట్ ఉత్పత్తులను పరిచయం చేయడానికీ ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి.అర్హత లేకపోయినా..ఇంట్లో జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు ఉండే అర్హతలు క్రెడిట్ కార్డు పొందడానికి సరిపోకపోవచ్చు. అలాంటప్పుడు ఈ యాడ్-ఆన్ కార్డులు ఉపయోగకరంగా ఉంటాయి. ఒక్కరికి క్రెడిట్ కార్డు ఉంటే.. దాని ఆధారంగా ఇతరులకూ కార్డులు జారీ చేస్తారు. ఇంట్లో నిత్యావసరాలు, అత్యవసర ఖర్చులకు వాటిని వాడుకోవచ్చు. అలాగే వారి క్రెడిట్ హిస్టరీని మెరుగుపర్చుకోవచ్చు.అధిక క్రెడిట్ లిమిట్..యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులు తీసుకునేవారికి కొన్ని సంస్థలు అధిక ప్రయోజనాలను ఆఫర్ చేస్తుంటాయి. క్రెడిట్ పరిమితి పెంచటం, అధిక రివార్డు పాయింట్ల వంటి లాభాలు ఉంటాయి. అలాగే ప్రైమరీ కార్డుపై ఉండే ప్రయోజనాలన్నీ యాడ్ ఆన్‌లకూ వర్తింపజేస్తారు. ఫలితంగా వాటిని ఉపయోగించేవారూ క్యాష్‌బ్యాక్, రాయితీలు, రివార్డు పాయింట్ల వంటి ప్రయోజనాలను పొందొచ్చు.ప్రైమరీ కార్డుదారులకు.. యాడ్-ఆన్ కార్డులతో చేస్తున్న ఖర్చులను పర్యవేక్షించే వెసులుబాటు ఉంటుంది. ఫలితంగా ఇంట్లోవాళ్ల వ్యయాలపై పరిమితి విధించి కార్డు దుర్వినియోగాన్ని అరికట్టొచ్చు.ఈ కార్డుల బిల్లు చెల్లింపులకూ ప్రైమరీ కార్డుహోల్డరే బాధ్యుడు. యాడ్-ఆన్ కార్డు వాడుతున్నవారు వాటిని ఏమాత్రం దుర్వినియోగం చేసినా.. ఆ ప్రభావం ప్రైమరీ కార్డు ఉపయోగిస్తున్నవారిపై ఉంటుంది. వారి క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్ర దెబ్బతింటుంది. బకాయిలు పేరుకుపోయినా.. ఎగవేతలు నమోదైనా.. అది ప్రైమరీ కార్డుదారుడి రుణ అర్హతలను దెబ్బతీస్తుంది.యాడ్-కార్డులపై విచ్చలవిడిగా ఖర్చు చేస్తే అది ప్రైమరీ కార్డుదారుడికి తలకు మించిన భారంగా మారే ప్రమాదం ఉంది. బిల్లు సకాలంలో చెల్లించలేకపోతే.. అధిక వడ్డీ భరించాల్సి వస్తుంది.వార్షిక రుసుములు..కొన్ని సంస్థలు యాడ్-ఆన్ కార్డులపై ప్రత్యేక రుసుములు విధిస్తుంటాయి. వార్షిక ఫీజుతో పాటు ఇతరత్రా రుసుములు ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కార్డుకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎలాంటి రుసుములు ఉంటాయో ముందే అడిగి తెలుసుకోవాలి. లేదంటే క్రెడిట్ కార్డుల నిర్వహణ భారంగా మారుతుంది.ఎలాంటి సమస్యలు రాకుండా.. యాడ్-ఆన్ కార్డుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలంటే కార్డుదారుల మధ్య సమన్వయం ఉండాలి. ఖర్చులపై పరిమితి, పర్యవేక్షణ, సకాలంలో చెల్లింపుల వంటి చర్యలు తీసుకోవాలి.

# బిజినెస్

## కరెంట్ ఖాతా లోటు 1 శాతమే!




ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశ కరెంట్ ఖాతా లోటు (సీఏడీ), అంచనాల కంటే తక్కువగా జీడీపీలో 1 శాతానికే పరిమితం కావొచ్చని అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది.మూలధన పెట్టుబడులు పటిష్ఠంగా ఉండటం, సరిపడా విదేశీ మారకపు నిల్వలు, తక్కువ విదేశీ రుణాలు కలిసి రానున్నాయని పేర్కొంది. ఈ సానుకూలతలన్నీ విదేశీ రుణాల సమతౌల్యానికి చేదోడుగా నిలుస్తాయని తెలిపింది. ఈ ఏడాది రేట్ల కోత ఉన్నందున, డాలరు బలహీన పడటమూ భారత ఆర్థిక వ్యవస్థకు కలిసి వస్తుందని తెలిపింది. ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, 2023-24లో కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) అంచనాలను జీడీపీలో 1 శాతానికి గోల్డ్‌మన్ శాక్స్ సవరించింది. జీడీపీలో 1.3 శాతంగా కరెంటు ఖాతా లోటు ఉండొచ్చని సంస్థ గతంలో అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కూడా కరెంటు ఖాతా లోటు అంచనాలను 1.9 శాతం నుంచి 1.3 శాతానికి సంస్థ తగ్గించింది. 2024లో చమురు ధర బ్యారెల్‌కు 81 డాలర్ల వద్దే ఉంటుందన్న అంచనాలూ ఇందుకు దోహదం చేశాయి. అంతక్రితం చమురు ధర అంచనా 90 డాలర్లుగా ఉంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన కఠిన విధానాన్ని సడలిస్తుండడంతో భారత్‌లోకి మూలధన నిధుల ప్రవాహం జరగనుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది.2024 జూన్ నుంచి జేపీ మోర్గాన్స్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ సూచీలో భారత బాండ్లను జత చేస్తుండడంతో, విదేశాల నుంచి రుణాలు అధికంగా రావొచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ) నుంచి కూడా భారత్ ప్రయోజనం పొందొచ్చని పేర్కొంది.2023 జనవరి-నవంబరులో చమురు దిగుమతుల బిల్లు 164 బి. డాలర్లుగా నమోదైంది. 2022 ఇదే సమయంలో ఈ మొత్తం 189 బి. డాలర్లు. చమురు ధరలు 18% దిగిరావడం ఇందుకు ఉపకరించింది.సేవల వాణిజ్యం కూడా మిగులు దిశగా నమోదు కావడం కలిసొచ్చింది. అమెరికా వృద్ధిపై బలమైన అంచనాలు ఉండడంతో, సేవల ఎగుమతులు కూడా రాణిస్తాయన్న అంచనాలున్నాయి. పసిడి దిగుమతులు పెరిగినా.. చమురు దిగుమతి బిల్లు భారం తగ్గడం, సేవల ఎగుమతులు రాణిస్తున్నందున పెద్దగా ఇబ్బంది ఎదురుకాబోదు.రూపాయి.. 81కి చేరుతుందా? 'రూపాయి మారకపు విలువ తక్కువ ఊగిసలాటనే ప్రదర్శించొచ్చు. ఇతర వర్ధమాన ఆసియా దేశాల కరెన్సీలతో పోలిస్తే కాస్త వెనకబడొచ్చు. విదేశీ నిల్వలను పెంచుకోవడానికి ఆర్‌బీఐ ప్రతీ అవకాశాన్నీ వినియోగించుకోవచ్చు. వచ్చే 3-6 నెలల్లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 83-82 మధ్య కదలాడొచ్చు. ఆ తర్వాత వచ్చే 12 నెలల్లో 81కి చేరొచ్చ'ని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది.

## 6% కంటే తక్కువ ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులే డివిడెండ్ ప్రకటించాలి




ముంబయి: నికర నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) నిష్పత్తి 6% కంటే తక్కువ ఉన్న బ్యాంకులను మాత్రమే డివిడెండ్ ప్రకటించేందుకు అనుమతించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మంగళవారం ప్రతిపాదించింది.2005లో సవరించిన నిబంధనల ప్రకారం.. 7% కంటే తక్కువ నికర ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులు డివిడెండ్ ప్రకటించొచ్చు. 'డివిడెండ్ ప్రకటించే ఆర్థిక సంవత్సరంలో నికర ఎన్‌పీఏలు 6% కంటే తక్కువ ఉండాలని' ఆర్‌బీఐ తాజా ముసాయిదా మార్గదర్శకాల్లో పేర్కొంది. బాసెల్ 3 ప్రమాణాల అమలు, సత్వర దిద్దుబాటు చర్యల (పీసీఏ) సవరణ సందర్భంగా మార్గదర్శకాలను సమీక్షించామని ఆర్‌బీఐ తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి. డివిడెండ్ చెల్లింపులు చేసేందుకు ఎన్‌పీఏల వర్గీకరణ, మొండి బకాయిలపై కేటాయింపుల వంటి అంశాలను బ్యాంకు బోర్డులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.డివిడెండ్ ప్రకటించాలంటే ఒక వాణిజ్య బ్యాంక్ కనీసం 11.5% మూలధన లభ్యత కలిగి ఉండాలి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు 11.5%, పేమెంట్ బ్యాంకులు 15%, స్థానిక బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 9% చొప్పున ఉంచుకోవాలి. ఈ ముసాయిదాపై ప్రజలు తమ అభిప్రాయాలను జనవరి 31లోగా తెలపవచ్చని ఆర్‌బీఐ తెలిపింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..



ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్-3-కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి.

## మొక్కజొన్న పీచుతో టీ



మొక్కజొన్న అంటే అందరికీ ఇష్టమే.ఈ కాలంలో విరివిగా దొరికే ఇవి రుచితోనే కాదు ఆరోగ్యంలోనూ ఎంతో ఉపయోగపడతాయి. మనకు తెలియని విషయం వాటిని ఒలిచిన తర్వాత వచ్చే పీచులో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయట.మొక్కజొన్న పీచులో క్యాల్షియం, విటమిన్ బీ2, సీ, కేలు అధికంగా ఉంటాయి. ఈ పీచుతో టీ కాచుకుని కూడా తాగొచ్చు.కిడ్నీలను డిటాక్స్ చేసుంది.. మొక్కజొన్న పీచు మూత్రపిండాలకు దివ్యౌషధంలా పని చేస్తుంది. ఇది కిడ్నీలో ఉండే ప్రమాదకరమైన టాక్సిన్లు తొలగించి, రాళ్లు తొలగించడానికి ఉపయోగపడతాయి. మొక్కజొన్న పీచుతో తయారు చేసిన టీ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నియంత్రించవచ్చు.యూరిన్ ఇన్‌ఫెక్షన్.. దీనిలో యాంటీఇన్‌ఫ్లెమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. అలాగే మూత్రంలో బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి ప్రోస్టేట్ గ్రంథిని ఆరోగ్యంగా ఉంచుతుంది.షుగర్... మొక్కజొన్న పీచులో ఫైబర్, విటమిన్లు, మినరల్సు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల రక్తంలోని చక్కెర స్థాయిని పెరగనివ్వవు. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఇన్సులిన్ హార్మోన్‌ను నియంత్రించే గుణాలు దీనిలో మెండుగా ఉన్నాయి. మధుమేహం ఉన్నవారు రోజూ ఈ పీచుతో టీ కాచుకుని తాగితే చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.బరువుకు... దీనిలో ఉండే పీచు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలో ఉండే చెడుకొవ్వులను బయటకు పంపంచి బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. అదనపు కొవ్వును కరిగిస్తుంది కూడా..

## మరకలు పోగొట్టే పంచదార



ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది. చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే... కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

## కృష్ణవేణి హై స్కూల్ సౌజన్యంతో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని, కృష్ణవేణి హై స్కూల్, అడ్డగుంట్ట పల్లి, గోదావరిఖని వారి సౌజన్యం తో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త నిర్వహణలో పాఠశాల ఆవరణంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ట్రస్ట్ నిర్వాహకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులతో కలిసి ఒక్క నిమిషం పాటు మౌనం వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజిక కార్యకర్త, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడారు.తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన మహానుభావులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని తెలిపారు.తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని గుర్తు చేసారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని వివరించారు.అలాంటి మహానుభావులు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించాడం చాలా బాధాకరం అని నివాళులు అర్పించారు. ఆయన జ్ఞాపకార్థం జయశంకర్ జిల్లా ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసారని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే మహనీయులను స్ఫూర్తి గా తీసుకొని దేశానికి సేవలు చేయాలని కోరారు. కార్యక్రమనికి అవకాశం కల్పించిన పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

**రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**




జ్యోతి నగర్ఎన్టిపిసి,ఆగస్టు 6: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ,భూమి, బుక్తి, విముక్తి కోసంపాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ లు అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని సమతా సైనిక దళ్ ఆధ్వరంలో సమత గ్రంథాలయంలో ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందన్నారు.'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా' అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్య క్తి గద్దర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉ న్నత కొలువులవైపు దృష్టిసారించకుం డా ప్రతి ఒకరికీ కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య పర్చారని పేరొన్నారు. ప్రత్యేక తెలంగాణ కొరకు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తుచేశారు. నేటి యువత మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమత గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీలనగేష్, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి సెక్యూరిటీ సిబ్బందికి రాఖీ ధరించిన దీప్తి మహిళా సమితి సభ్యులు



జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఎన్ టి పి సి దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్థానిక పర్మనెంట్ టౌన్షిప్ దీప్తి మహిళా సమితి లో ఎన్టిపిసి టౌన్షిప్ సెక్యూరిటీ సిబ్బందికి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖి సమంత ఆధ్వర్యంలో మహిళలు సోదర భావంతో రాఖీ లు కట్టారు.ఈ సందర్భంగా రాఖి సమంతా మాట్లాడుతూ ఎన్టిపిసి టౌన్షిప్ లో నిరంతరం భద్రతగా ఉంటూ సేవలందిస్తున్నందుకు సెక్యూరిటీ సిబ్బందిని కొనియాడారు, ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి సభ్యులతో పాటు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలికల కళాశాలను తనిఖీ చేసిన స్పెషల్ అధికారి

మద్నూర్ /ఆగస్టు 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాల స్పెషల్ అధికారి దాసరి ఒడ్డెన్న బాన్సువాడ జూనియర్ కళాశాలను పర్శిలించడం జరిగింది. బుధవారం రోజున ఉమ్మడి జిల్లా అధికారి మరియు కామారెడ్డి జిల్లా అధికారి షేక్ సలాం కళాశాల ప్రార్థన సమయానికి వెళ్లారు. విద్యార్థినియులతో కలిసి ప్రార్థన (ప్రేర్ ) నిర్వహించడం. ఉమ్మడి జిల్లా అధికారి దాసరి ఒడ్డెన్న ఇంటర్ మొదటి సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిన్నిలకు పెన్నులు బహుమానం అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. రెండవ సంవత్సరం లో కూడా మంచిగా చదివి ప్రతిభ చాటుకోవాలని కోరారు. ప్రేర్ లో ఉన్నటువంటి విద్యార్థిన్నిలకు విద్యా పరంగా పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో ప్రవేటు కంటే దిటుగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలను కళాశాల లెక్చరర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినియులు కూడా మంచిగా చదవాలని కోరారు. క్లాస్ రూమ్ లలో లెక్చరర్లు చెప్పిన పాఠ్యంశాన్ని శ్రద్ధ, ఏకగ్రత్త, ఇష్టం తో వినాలని కోరారు. ఇంటర్ పూర్తి చేసుకున్న తరువాత ఉజ్వల భవిష్యత్తు మీ చేతుల్లోనే



ఉంటదాని తెలిపారు. పోలీస్ మరియు డి. ఏడ్. చేసుకొని ప్రభుత్వ కొలువులు సులభంగా సాదించుకోవచ్చానాని తెలిపారు. తక్కువ చదువు తక్కువ వయస్సులో పోలీస్, ఉపాధ్యాయ ఉద్యోగాలు కష్ట పడి సాధించవచ్చునని తెలిపారు. మహిళలకు ప్రత్యకంగా ఉద్యోగాలలో 33 % శాతం రిజర్వేషన్ ఉండటం మూలంగా మీరందరు ఇంటర్ మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ప్రేర్ తరువాత ప్రొపెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల లెక్చరర్లకు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా, సులభ పద్ధతి ద్వారా విద్యాను అందించాలని కోరారు. విద్యార్థినియులు చదువు పై ఆసక్తి చూపాలని కోరారు. ఫోన్లను దూరంగా పెట్టాలని దాని జోలికి వెళ్ళారాదని తెలిపారు. ఎంతో నమ్మకంతో చదువు పిస్తున్న తమ తల్లిదండ్రుల, లెక్చరర్ల యొక్క పేరు ప్రక్యత సాధించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా కాలేజీ వ్యస్థ ను తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ అసద్ ఫారుక్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా అధికారి దాసరి ఒడ్డెన్న, కామారెడ్డి జిల్లా అధికారి షేక్ సలాం, ప్రిన్సిపాల్ అసద్ ఫారుక్, లెక్చరర్ల బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేదు

- 1620 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- ఆర్.ఎఫ్.సి.ఎల్ ద్వారా పెద్దపల్లి జిల్లాకు 8 న 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా
- వారం రోజులలో జిల్లాకు చేరుకొనున్న మరో 3 వేల మెట్రిప్ టన్నుల యూరియా కేటాయింపు
- రైతులు అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్

పెద్దపల్లి, ఆగస్టు 05: అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో రైతుల సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లెదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో బుధవారం యూరియా నిలువలపై అక్షరం ప్రతినిధితో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ ప్రత్యేకంగా మాట్లాడారు.



జిల్లాలో ప్రస్తుతం 1620 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఆగస్టు 8 న ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి మనకు 3,000 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని, వారం రోజులలో అదనంగా మరో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందని, వారం రోజుల్లో మరో మూడు వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందని ఆయన తెలిపారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని, రైతులు ఆందోళనతో యూరియాను అదనంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం రైతుల డోసు ఎంత కావాలో అంతే కొనుగోలు చేయాలని, ప్రతి రైతు ఈ విధానాన్ని పాటించాలని అప్పుడే యూరియా పంపిణీ సాఫీగా సాగుతుందని అన్నారు.నాలుగు నెలలకు అవసరమైన యూరియా ఒకేసారి కొనుగోలు చే చేయవద్దని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని , పరిమితికి మించి యూరియా వాడ వద్దని ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు .ప్రస్తుతం యూరియా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం వలన దానిలో ఉన్న నత్రజని ఆవిరి చెందుతుందని, ప్రస్తుత డోస్ కి అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కార్యక్రమంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు జరిగిన ధర్నా కార్యక్రమంలో కార్మిక పరిశ్రమల మరియు మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు అనుమాస శ్రీనివాస్ జీన్స్వాసర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత విమర్శలకు పాల్పడితే ఊరుకోం

**రఘునాథపల్లి మండలంలో బహిరంగ చర్చకు సిద్ధమా..!**

**రాజయ్యకు సవాల్ విసిరిన మండల కాంగ్రెస్ నాయకులు..**

జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 06: వ్యక్తిగత విమర్శలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,ప్రజా సంక్షేమం కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా ఎంచుకొని

అహర్నిషలు అంకిత భావంతో పని చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వ్యక్తిగత విమర్శలకు పాల్పడితే ఊరుకోమని..తాటా తీస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు మండిపడ్డారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ కు రాజీనామా చేసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి నియోజకవర్గ సంపూర్ణ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న కడియం శ్రీహరి పని తీర్పు చూసి ఓర్వలేకనే రాసలీల రాజయ్య అసత్య ఆరోపణలు చేయడం ఆయన దివాళకోరుతనానికి నిదర్శనంగా నిలుసు ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అదికారం చేపట్టగానే

రాజయ్య కాంగ్రెస్ లో చేరడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్న క్రమంలో గాంధీ భవన్ ముందు గ్లాసులు.. గాజుల గలగలకు




ప్రత్యక్ష ప్రతి రూపమైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలో చేర కోవద్దని మహిళలు అందోళన చేపట్టిన విషయాన్ని మర్చిపోయి.. కాంగ్రెస్ అధిష్టానం ఆహ్వానించిన మేరకే పార్టీలో చేరిన కడియం శ్రీహరికి., నీకు నక్కకు. నాగలోకానికి ఉన్న తేడా ఉందని. అలాంటి నీకు కడియంను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. దళిత బందు పథకం మంజూరు చేయడానికి ఒక్కొక్కరి నుండి రూ.3 లక్షలు, అంగన్వాడీ పోస్టులకు రూ.50 వేలు తీసుకోని దళిత, గిరిజన మహిళల జీవితాలతో చెలగాటమాడిన రాజయ్య. నీకు దమ్ము, ధైర్యం ఉంటే రఘునాథపల్లి మం డలంలోని ఏ గ్రామంలో నైనా నీవు పాల్పడిన అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా.. అని మండల కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రినని గొప్పలు చెప్పుకుంటున్న నువ్వ తెలంగాణాలో బర్తరప్ అయిన తొలి ఉప ముఖ్యమంత్రివి నువ్వేనన్న విషయాన్ని మర్చిపోవద్దని కడియం శ్రీహరిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ కార్యకర ల చేతిలో తగిన గుణపాఠం తప్పదు. ఖబర్దార్ అని హెచ్చరించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ బాసు మియా, పర్ష సిద్దేశ్, నాయకులు నామాల బుచ్చయ్య, గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కావటి భాస్కర్, లోనే రవీందర్, గొరిగే రవి, బానోతు బిక్షపతి, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, కడారి రవి, కొమురెల్లి, నారగోని కుమార్, పృద్వి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టు పోరాట యోధుడు అయోధ్య మృతి



- సూర్యాపేట హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర, జిల్లా నేతలు
- అయోధ్య మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు : సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 ఆగస్టు/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి.అయోధ్య బుధవారం తెల్లవారుజామున సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాదులో వైద్యం చేయించుకొని గురువారం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళుతుండగా ప్రమాదానికి గురై అయన మృతిచెందారు, డ్రైవర్ రమేషుకు తీవ్రగాయాలయ్యాయి. సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'కు పార్టీ శ్రేణుల సందర్శనార్థం తరలించారు. సిపిఐ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయపక్షాల నాయకులు అయోధ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కమ్యూనిస్టు నేతగా ప్రేత్యేక స్తానం సంపాదించుకున్నాడని, జిల్లా రాజకీయాలను శాశించే స్థాయికి కమ్యూనిస్టు పార్టీని తీసుకెళ్లాడన్నారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీని నిలిబెట్టి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్గా, ప్రజాప్రతినిధిగా పనిచేసి ప్రజలకు యెనలేని సేవలందించారన్నారు. ప్రజా పోరాటాలకు, భూపోరాటాలకు అయోధ్య నాయకత్వం వహించారన్నారు. భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందని, అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం పట్టణ పురవీధులమీదుగా భారీ ఊరేగింపుతో విడ్కోలు పలికారు. నివాళిలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, యు.రాహుల్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వరరావు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, పద్మ, ధనలక్ష్మి, దార శ్రీను, అబిద్, పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు పోరాట ఫలితమే

## సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల కు ఈఎస్ఐ అమలకు చర్యలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 6 ఆగస్టు /అక్షరం న్యూస్ : సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు ఏఎస్ఐ అమలుకు చర్యలు చేపట్టే విధంగా నేడు జరిగిన అవగాహన సదస్సులో సింగరేణి జిఎం కవిత నాయుడు గారు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ఒక ప్రకటనలో తెలిపారు గత పది సంవత్సరాల నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేపట్టామని అనంతరం కాంట్రాక్టు కార్మిక సంఘాలు జేఏసీ కూడా కృషి చేసిందని ఆయన తెలిపారు కార్మికుల పోరాట ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల పోరాట ఫలితంగానే ఈఎస్ఐ ఏర్పాటు కాబోతుందని ఆయన అన్నారు ఈఎస్ఐ ఏర్పాటు విషయంలో సిఎండి బలరాం నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాటు విషయంలో మరింత వేగవంతం అయ్యేవిధంగా పనులు ప్రారంభించాలని బి. మధు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా సత్వరమే ఈఎస్ఐ పనులు ప్రారంభించాలని కాలయాపన చేయకుండా కార్మికుల శ్రమను గుర్తించి వెంటనే వారికి న్యాయం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల తరఫున బి మధు కోరారు.అవగాహన సదస్సులో జిఎం పర్సనల్ శ్రీమతి కవిత నాయుడు వెల్లడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ %౮% ఔట్సోర్సింగ్ కార్మికులకు సంస్థ సీ అండ్



ఎండి గారి ఆదేశానుసారం ఈఎస్ఐ అమలకు తక్షణమే చర్యలు చేపట్టాలని,దీనిపై కాంట్రాక్టర్లు,అధికారులు, కార్మికులు అవగాహన చేసుకుని తక్షణమే సభ్యులుగా నమోదు చేసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం శ్రీమతి కవిత నాయుడు తెలిపారు.ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి డిసెంబర్ వరకు ఈఎస్ఐ వారు ప్రత్యేకంగా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సింగరేణిలో ఈఎస్ఐ లో నమోదు కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్లు తెలిపారు.బుధవారం నాడు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో శ్రీమతి కవిత నాయుడు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 1948 ఈఎస్ఐ ఆక్ట్ ప్రకారం 21,000/- లోపు వేతనం పొందుతున్న వారు దీనిలో అర్హులని తెలిపారు. సింగరేణిలో ఈఎస్ఐ ప్రారంభం సందర్భంగా ముందుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద కొత్తగూడెం కార్పొరేటు, మరియు కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ జనరల్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు,ఏజిఎం పర్సనల్ అజయ్ కుమార్ మరియు ఈఎస్ఐ కి సంబంధించిన వరంగల్ హైదరాబాద్ రీజనల్ అధికారులు సాయి,కిరణ్ లు పాల్గొని ప్రసంగించారు.దీనివల్ల కాంట్రాక్ట్ %౮% ఔట్సోర్సింగ్ కార్మికుల కు,వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు మరియు ప్రమాద నష్టపరిహారం, హెల్త్ ఇన్సూరెన్స్ అనేక రకాల సంక్షేమ సౌకర్యాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేటు,కొత్తగూడెం ఏరియా,సత్తుపల్లి కి సంబంధించిన కాంట్రాక్టర్లు, ఆల్ డిపార్ట్మెంట్స్ హెచ్ఓడి లు మరియు యూనియన్ లీడర్స్ పాల్గొన్నారు.సంబంధిత అధికారులకు సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్,అభినందనలు తెలిపారు.

## వీధి పంపులు మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలి

- సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలి
- ఆదర్శనగర్ కాలనీలో సమస్యలపై సిపిఎం సర్వే.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 6 /అక్షరం న్యూస్ : ఆదర్శనగర్ కాలనీలో మంచినీటి వీధి పంపులను మరమ్మత్తులు చేసి నీరు అందించాలని, సిసి రోడ్లు,డ్రైన్లు నిర్మించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ లు డిమాండ్ చేశారు.. పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కాలనీలో సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే సందర్భంగా కాలనీ ప్రజలు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఆదర్శనగర్ కాలనీలో సిసి రోడ్లు,డ్రైన్లు కోసం అనేకసార్లు కొలతల కొలుచుకొని వెళ్లిన అధికారులు నేటికి నిర్మాణం మాత్రం చేపట్టలేదని కాలనీవాసులు వాపోయారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగలు మాట్లాడుతూ ఆదర్శనగర్ కాలనీలో పనిచేయని మంచినీటి పంపులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీరు అందించాలని, చెడిపోయిన మంచినీటి చేతి పంపు రిపేరు చేయాలని, డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు. నాగమణి. కాటం ముత్తేశ్వరి. భోగ్గి భద్రమ్మ. దాబా. సత్యం మాదిలా సత్యం భట్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 6 /అక్షరం న్యూస్ : డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు టి శివప్రసాద్ లు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషి ని. వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసే వారి సేవలను కొనియాడారు. అంతేకాక తెలంగాణయే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బ్రతికారని కోట్లాది సకలజనుల్లో ఉద్యమస్ఫూర్తిని రగిలించారని తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేస్తున్న గొప్ప పోరాటయోధుడిని కొనియాడారు.తరువాత ఉపాధ్యక్షుడు గొర్ల మురళీకృష్ణ, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, బైరు నరసింహారావు, కొండలరావు, గాలి రామ్మోహనరావు ,బి రాజు, రామరాజు ,ఈశ్వరయ్య, సిత్యా నాయక్, రాజబాబు .పరిటాల సుబ్బారావు తదితరులు చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు

## కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం లో ఘనంగా కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్ /6ఆగస్టు/ అక్షరం న్యూస్: కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏరియా జిఎం షాలేం రాజు గారు, గుర్తింపు సంఘం ఎఐటియుసి సహాయ కార్యదర్శి జక్కుల గట్టయ్య గారు,మరియు ఐఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ గారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గట్టయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ గారి పుట్టినరోజు సందర్భంగా ముందుగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు ఆగష్టు 6, 1934న మారుమూల గ్రామాన హనుమకొండ జిల్లా, అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు అని వివరించారు ఈ కార్యక్రమం లో ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి గారు,ఏరియా ఇంజినీర్ రాజు గారు, డిజిఎం పర్సనల్ మోహనరావు, ఐటీ మేనేజర్ శేషాశ్రీగారు,ఎఐటియుసి ఏరియా బ్రేంచ్ మెన్ అధ్యక్షులు సాంబమూర్తి, ఏరియా జిఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య,ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్ , ఓంకార్, రాజేష్ తాతిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలి

- కనీస వేతనం 26,000 అమలు చేయాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి.
- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్.
- ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల మహాసభ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/6 ఆగస్టు /అక్షరం న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . నేడు జరిగిన ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మహాసభలో భూక్యా రమేష్ పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఏదైనా రోగం వస్తే ప్రభుత్వం ఆస్పత్రులలో వైద్యం కోసం వచ్చే ప్రజలకు అమ్మలాగా అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని ఆయన అన్నారు. వారు పని చేసే ఆసుపత్రుల్లో సరైనటువంటి సానిటైజేషన్ సామాన్లు అందుబాటులో ఉండటం లేదని, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయడం లేదని కనీస వేతనం అమలు చేయడం లేదని , అన్నారు . పెరిగిన నిత్యావసర ధరలను తట్టుకోలేని పరిస్థితిలో కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని, చాలీచాలని జీతాలతో బతుకుతున్నా ఎలా పోషిస్తారని ఆయన అన్నారు. పెరిగిన ధరలు కనుగొనంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు 11 వేల రూపాయలు మాత్రమే వేతనం ఇస్తున్నారని ఈ వేతనం కూడా రెండు నెలలకోసారి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆసుపత్రి వస్తున్న రోగులకు వైద్య బృందానికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కనీస వేతనం 26,000 అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు జున్ను మాల నగేష్ ఆది అనిల్ సుగుణ గంగ హైమ భాగ్య సత్య పాల్గొన్నారు

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 6 /అక్షరం న్యూస్ : టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవోస్ భవన్ నందు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని, అట్టి తెలంగాణకు దశ దిశ సూచించిన దిక్సూచి లాంటి మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని వారి సేవలు చిరస్మరణీయమని, ప్రతి తెలంగాణ పౌరుడు గుర్తుంచుకోదగిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు రాజేష్ అంజిబాబు ప్రమోద్ శ్రీనివాస్ హరీష్ పాషా పదికారు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గీతకార్మికులకిచ్చిన హామీలను అమలు చేయాలి



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 06: ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వారి సంక్షేమం కోసం రూ.5 వేల కోట్లు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అమరవీరుల యాదిలో భాగంగా మండలంలోని ఖిలాషాపూర్ లో దూడల యాదగిరి చి త్రపటానికి కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బుధవారం పూలమాలలు వేసి నివాళులరించిన అనంతరం చైతన్య యా త్రను ప్రారంబించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం రూ.5 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండిం గ్ లో ఉన్న గీత కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్ షియాకు సంబందించిన రూ.12.96 కోట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను అదుకోవాలని అన్నారు. వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన రమునాదపల్లిలో ఖిలాషాపూర్కు వెళ్లే రోడ్డుపై సర్దార్ సర్వాయి పాపన్న కళాతోరణం ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, బుర్ర లక్ష్మీనారయణ, కుర్ర రాజు, భీమగోని చంద్రయ్య, మీసాల రాజయ్యనాసగాని కొండయ్య ఉమ్మగోని రాజు,యాదగిరి, కత్తి ప్రశాంత్, సుమన్, ముప్పిడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం.. అన్నపూర్ణ కాలనీలో లయన్స్ క్లబ్ స్ఫూర్తి తల్లిపాల వారోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తల్లి పాలతోనే పిల్లలు ఆరోగ్యం అందంగా ఎదుగుతారని ప్రతి ఒక్క తల్లి పిల్లలకు తల్లిపాలే పట్టించాలని ఐసిడిఎస్ సిడిపి ఓ అలేఖ్య పటేల్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రామగుండం సెక్టార్ ఎన్ టి పి సి ఏరియా అన్నపూర్ణ కాలనీ అంబేద్కర్ భవన్లో బుధవారం తల్లిపాల మహోత్సవ లను ఐసిడిఎస్, లయన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన పౌష్టికాహారాల గురించి వివరించారు ఈ సందర్భంగా పాల్గొన్న 65 మంది గర్భిణీ స్త్రీలకు స్త్రీమంతం జరిపారు అదేవిధంగా ఆరు నెలలు పిల్లలకు అన్న ప్రసన్నము, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసగా జరిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి తో పాటు లైన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్ కొల్లూరు విజేందర్ నరినేని రంగారావు రమణారావు రాజేందర్ సతీష్ నార్ల ప్రసాద్ వినోద్ గోపాల్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు ఈ సందర్భంగా గర్భిణీలకు లైన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు

## పోక్సో కేసులో 7 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష

**11,000 రూపాయలు జరిమానా విధించిన జడ్జి కే.సునీత**

పెద్దపల్లి టౌన్ ఆగస్టు 06 అక్షరం న్యూస్

పోక్సో కేసులో 7 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష రామగుండం కమిషనరేట్ పరిధిలోని బసంతనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు పోలీసులు కన్నాల గ్రామానికి చెందిన కన్నం సాగర్ వయస్సు 30 సంవత్సరములు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక 2019 లో స్కూల్ కి వెళ్ళి ఇంటికి వచ్చే సమయంలో వెంటపడుతూ ప్రేమిస్తునాను అంటూ నాకు నువ్వు కావాలి అని వెంటపడి వేదించేవవాడని ఒక రోజు తల్లి తండ్రులు పొలం పనికి వెళ్ళగా బాలికకు జ్వరం వచ్చి ఇంట్లో ఉండగా ఎవరు లేని సమయంలో నేరస్తుడు కన్నం సాగర్ బాలిక ఇట్లోకి వెళ్లి చేయి పట్టుకొని లాగడని చున్నీ తీసివేసి ఛాతిపై చేయి వేయగా కేకలు వెయ్యడంతో కన్నం సాగర్ పారిపోయినాడని తెలిపిందని వెంటనే నేరస్థుడిపై కేసు పెట్టగా అప్పటి ఎస్ హెచ్ఓ ఉమాసాగర్ ఇట్టి కేసును పరిశోధన ప్రారంభించి విచారణ చేసి నేరస్తున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయడం జరిగిందని జిల్లా జడ్జి కోర్టు పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరిపారని కే .సునీత జడ్జి ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తుడు నేరం చేసినట్లు ఋజువుకావడ%శీ% వలన అతనికి 07 సంవత్సరాల కాలం కఠిన కారగారా జైలు శిక్ష మరియు 11,000/- రూపాయల జరిమానా విభజన జరిగింది నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారని పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ మరియు జి.కృష్ణ ఏసీపీ పెద్దపల్లి పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సీఐ కే. ప్రవీణ్ కుమార్ ఎస్సై.స్వామి, బసంతనగర్ కోర్ట్ సిడిఓ ఎస్ వెంకటేశ్వర్లు హెచ్ సి .2330, సియంఎస్ పి.కోటేశ్వర రావు హెచ్ సి .2465 లను రామగుండం ఐపిఎస్ అంబర్ కిషోర్ జా డిఐజి ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు

# రైతులకు సాగు నీరు అందించాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**



జనగామజిల్లా,జఫర్ గడ్, ఆగష్టు06,అక్షరంన్యూస్ : గత పది సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఉప్పుగల్లు రిజర్వాయర్ తక్షణమే పూర్తి చేసి ప్రధాన కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు.తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉప్పుగల్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి రిజర్వాయర్కు అను సంధానంగా ఉన్న ప్రధాన కెనాల్ సందర్శించారు. అనంతరం మండల కార్యదర్శి నక్క యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ రిజర్వాయర్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తే ఉపయోగం జరుగుతుందని రైతులు ఆశించి ప్రభుత్వానికి అతి తక్కువ ధరలతో ప్రభుత్వం భూములు కొనుగోలు చేస్తే గత్యంతరం లేక నీరు సౌకర్యం వస్తే మన జీవితాలు మారుతాయి అని ఆశించారని కానీ నేటికీ ఉప్పు గల రిజర్వాయర్ అదేవిధంగా దానికి అనుసంధానంగా ఉండే పిల్ల కెనాల్ పనులు గత పది సంవత్సరాల నుండి నత్తనడకన అత్యంత నిర్లక్ష్యంగా చేస్తున్నారని కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా రిజర్వాయర్ కెనాల్ పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని లేనియెడల భూసేకరణ చట్టం 2013 ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే నష్టపరిహారం పెంచుకునే విధంగా కోర్టుల ద్వారా పోరాడుతామని 40 లక్షలకు ఎకరం పలికే భూమిని రైతులు ఆరు లక్షలకు నాలుగు లక్షలకు సాగునీరు అందుతుంది. ఏమో అని ఆశతో అందిస్తే నేటి వరకు పూర్తి చేయకపోవడం అత్యంత శోచనీయమని ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలోని పెండింగ్ రిజర్వాయర్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వారు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల నాయకులు వడ్లకొండ రాజు అన్నెపు ప్రభాకర్ పులిగిల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడు మృతి

కరీంనగర్ /చిగురుమామిడి/ఆగస్టు 06 అక్షరం న్యూస్



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గిరబోయిన అజయ్ (21) అనే యువకుడు మోటార్ సైకిల్ అదుపుతప్పిన ప్రమాదంలో దుర్మరణం చెందాడు. నవాబుపేట్ గ్రామం నుండి తన సొంత ఊరైన సుందర గిరి కి వస్తుండగా, భారత రాజ్యాంగం స్థూపం వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని, పక్కనే ఉన్న ప్రహరీ గోడకు తల తగిలి, తీవ్ర గాయాలై ఘటన స్థలంలో మృతి చెందాడు. మృతుడు అజయ్ కి ఇద్దరూ చిన్న కుమార్తెలు ఉన్నారు. భార్య రవళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

# జయశంకర్ ఆశయాల సాధనే అసలైన నివాళి

**మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**



కరీంనగర్ /చిగురుమామిడి ఆగస్టు 06,(అక్షరం న్యూస్)

జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా, కొనసాగించడమే, ఆయనకు మనం అందించే అసలైన నివాళి అని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ పేర్కొన్నారు. బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జయశంకర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాదులు వేసిన గొప్ప దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసి తెలంగాణ జాతిపితగా వెలుగొందిన మహనీయుడు జయశంకర్ సార్. తెలంగాణ తొలి ఉద్యమ కాలంనాడే నాన్-ముల్కి గో బ్యాక్ మరియు ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమాలతో తెలంగాణలో నిప్పు రాజేసి, మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఏర్పాటుకు దశా దిశా నిర్దేశించిన సైద్యంతిక వాది అని గీకురు రవీందర్ పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలలో వివక్షత లేని సామాజిక తెలంగాణ కోసం నిరంతరం పోరాడారన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ, సమాజంలో అంతరాలు లేని సామాజిక తెలంగాణ కోసం పాటుపడి, తాను కన్నా కలలను నిజం చేయడానికి ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, విశ్వకర్మ నాయకులు చొప్పదండి సుధాకర్, అనువోజు చిరంజీవి, ఇంద్రయ్య, గొల్లపెల్లి తిరుపతయ్య, కందుకూరి సత్యనారాయణ, శ్రీరామోజు రాములు, వడ్లురి రాజయ్య, వడ్లూరి నరేష్, చొప్పదండి రాజయ్య, సాయి కృష్ణ, భరత్, బహుజన నాయకులు కూతాడి కొమురయ్య, నిలిగొండ కిషన్, పెనుకుల తిరుపతి, వేల్పుల సదానందం, మార్క రాజ్ కుమార్, మల్లం బాలయ్య, రాజయ్య, వెంకటరాజం, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ



కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్టలు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫోటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫోటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## పెద్ద స్టార్లతో నటిస్తే చాలా ఇబ్బందులు : రాజ్‌బీశెట్టి

యాక్టర్‌గా, దర్శకుడిగా, రైటర్‌గా, నిర్మాతగా కన్నడ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక ఫాలోయింగ్ సంపాదించుకున్న నటుల్లో టాప్‌లో ఉంటాడు రాజ్ బీ శెట్టి. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నిర్మించిన సు ఫ్రమ్ సో ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఆగస్టు 8న తెలుగులో విడుదల కానుంది. కాగా రాజ్ బీ శెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన జర్నీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్‌ను డైరెక్ట్ చేస్తున్నాడన్న పుకార్లను కొట్టిపారేశాడు రాజ్ బీ శెట్టి. అలాంటి కాంబినేషన్ ఏం లేదని చెప్తూనే తాను ప్రస్తుతం ఓ థ్రిల్లర్ ప్రాజెక్టుపై బిజీగా ఉన్నానని చెప్పాడు. అయితే ఆ ప్రాజెక్ట్ ఏంటనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేశాడు. ఇక స్టార్ యాక్టర్లతో (పెద్ద స్టార్లతో) నటించేందుకు ఆసక్తి చూపించకపోవడంపై ప్రశ్నించగా.. అలాంటి స్టార్లతో నటించేటప్పుడు తరచూ షెడ్యూల్స్‌లో విభేదాలు తలెత్తి కష్టాలు పడాల్సి వస్తుందంటూ చెప్పుకొచ్చాడు. ఒకవేళ పెద్ద స్టార్లతో చేయాల్సి వస్తే తాను ఎంతగానో అభిమానించే శివరాజ్‌కుమార్‌తో నటించేందుకు రెడీ అన్నాడు. రాజ్ బీ శెట్టి ప్రస్తుతం 45 సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది.

## ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

- **ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి**
- **భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్**

ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధిం చడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు.

## ఢిల్లీ ఓబిసి ధర్నాలో పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు

- 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమిస్తాం
- జిల్లా ఓబీసీ కాంగ్రెస్ నాయకుడు తాడూరి శ్రీమన్నారాయణ వెల్లడి



పెద్దపల్లి టౌన్ ఆగష్టు 06 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం హామీలో భాగంగా 42% బీసీల రిజర్వేషన్ల సాధనకై న్యూఢిల్లీలో బుధవారం జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఓబిసి శ్రేణులు పాల్గొన్నారు జంతర్ మంతర్ వద్ద జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి నాయకుడు తాడూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో సుమారు వందమంది ఓబీసీ ముఖ్య నాయకులు కార్యకర్తలు దీక్షా కార్యక్రమంలో భాగస్వామ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచారు బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఓబీసీలపై చిత్తశుద్ధి లేని రాజకీయాలు నడుపుతున్నారని ఈ పార్టీలు ఓబీసీలకు మద్దతుగా నిలవకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని తాడూరు శ్రీమన్నారాయణ తెలిపారు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఓబీసీ ధర్నా ఢిల్లీలో విజయవంతం అవడం 42 శాతం రిజర్వేషన్లు సాధించే మార్గం సుగనమైందని అన్నారు యూపీఏ భాగస్వామి పార్టీలైన ఆర్జెడి ఎన్సిపి డిఎంకె పార్టీలతోపాటు బాగా సౌమ్య పక్షాలకు చెందిన సుమారు 200 ఎంపీలు ధర్నా కార్యక్రమంలో పాల్గొని 42 శాతం రిజర్వేషన్ల సాధన దీక్షకు మద్దతు ఇవ్వడం దేశ చరిత్రలో లిఖించ తగిందని తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు పెద్దపెల్లి జిల్లాకు చెందిన పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ రాష్ట్ర కాంగ్రెస్ కోఆర్డినేటర్ కొండి సతీష్ కందుల సదయ్య ఏం కొమురయ్య చందు సమ్మయ్య లతోపాటు పలువురు ఓబీసీలు పాల్గొన్నారు

## క్యూబా పై సామ్రాజ్యవాద అమెరికా విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద బుధవారం రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో క్యూబా పై సామ్రాజ్యవాద అమెరికా విధిస్తున్న ఆంక్షలకు, నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు.కోటీ 15 లక్షల జనాభా కలిగిన క్యూబా చిన్న ద్వీపమని, గత 60 ఏళ్లుగా అమెరికా దాస్టికాన్ని ఎదిరించి నిలబడుతున్నదని, సామ్రాజ్యవాద అమెరికా విధిస్తున్న దిగ్బంధనం వల్ల అనేక సంస్థలు మూతపడుతున్నాయని,విద్యుత్ ఉత్పత్తిలో, పంపిణీలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు విద్యుత్తు లేకుండానే చీకట్లో మగ్గుతున్నారని అన్నారు.ఈరోజు క్యూబా ప్రజలు ఉన్న పరిస్థితుల్లో అనేక రూపాల్లో అంతర్జాతీయంగా సంఘీభావం అవసరం ఎక్కువగా ఉందని, ప్రపంచంలోనీ ఏ కార్మికుడు, ప్రజలు కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలబడాలని, అందుకని రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగం కావాలని,2025 ఆగస్టు 2 నుండి 10 వరకు జరిగే క్యూబా సంఘీభావ నిధి క్యాంపెయిన్లో భాగస్వామ్యం అయి తమ వంతు నిధిని ఇచ్చి కార్మిక వర్గ రాజ్యానికి అండగా ఉండాలని కోరారు. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, దండ రాఘవరెడ్డి, కే రాజ్ కుమార్, వెంకన్న, వీ శ్రీనివాస్, బి వెంకటేశం, ఎం భూమయ్య, ఎం శ్రీనివాస్, భాస్కర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి



మద్నూర్ /ఆగస్టు 06(అక్షరం న్యూస్-కామారెడ్డి)

తెలంగాణ రాష్ట్ర రూప కర్త, ఉద్యమ కెరటం, మేధావి లిఆచార్య" కొత్తపల్లి జయశంకర్ జయంతిని మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం డి ముజీబ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, నీళ్లు - నిధులు నియామకాలు వాటి ప్రాదాన్యత గురించి అర్థం చేయించిన మేధావి ప్రొఫెసర్ జయశంకర్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ లు శివ రామకృష్ణ, శరత్, గిర్దవార్ ఏం శంకర్, మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం

# మోదీని గద్దె దింపే వరకు పోరాటం

### ఢిల్లీ ధర్నాలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఢిల్లీ / ఆగస్టు 6/ అక్షరం న్యూస్ -

బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని తమ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ వెనుకబడిన వర్గాల ప్రజలు సమర్థిస్తున్నారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. ఢిల్లీలో



జరిగిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రక్రియ ఆమోదంపై జరిగిన ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలతో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో చేపట్టిన ధర్నాతో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు వణుకు మొదలైందని, కావాలనే బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ లు చేద్దామంటే ముస్లింల పేరుతో మత విద్వేషాలు చేస్తూ బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని నాగా సీతారాములు ధ్వజమెత్తారు.

# ప్రభుత్వ వైద్యంపై ప్రజలలో నమ్మకం కలిగించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ
- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపి సేవలు నిర్విరామంగా జరగాలి
- వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -06 అక్షరం న్యూస్

ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసరమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. 102 వాహనాల ద్వారా గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యంత్రాల మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 11న జరిగే నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని, 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు.

పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఎక్కువ గా ఆరోగ్య శ్రీ ఆపరేషన్ లు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన పాటించాలని, ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట తప్పని సరిగా జరగాలని అన్నారు. జనరల్ మెడిసిన్ విభాగంలో పని తీరు మెరుగ్గా ఉండాలని అన్నారు. రోగులు, కుటుంబ సభ్యులతో వైద్యులు , సిబ్బంది మర్యాదతో ప్రవర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు చాలా బాగుందని, ఇంకా మెరుగైన సేవలు అందించే సామర్థ్యం మన దగ్గర ఉందని ఆ దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హలో ఆరోగ్య శ్రీ నుంచి మాట్లాడుతున్నాం....

- ఆసుపత్రి ఖర్చుల రిఫండ్ అంటూ మోసం...
- నిందితున్ని హైదరాబాద్ లో పట్టుకున్న జిల్లా సైబర్ టీం
- నిందితునిపై తెలుగు రాష్ట్ర లలో79పిటిషన్లు.
- సుమారు.రూ 15లక్షల వరకు మోసం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -06(అక్షరం న్యూస్ )

హలో ఆరోగ్య శాఖ నుండి మాట్లాడుతున్నామంటూ బాధితులకు ఫోన్ చేసి, ఆసుపత్రి ఖర్చుల రీఫండ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని సిరిసిల్ల జిల్లా సైబర్ టీమ్ హైదరాబాద్‌లో అరెస్ట్ చేసింది. నిందితుని వివరాలు సిరిసిల్ల డి.ఎస్.పి చంద్రశేఖర్ వెల్లడించారు కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన ముల్లుంటి సలీం మాలిక్ అనే వ్యక్తి రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు రూ. 15 లక్షల వరకు మోసాలకు పాల్పడినట్లు వెల్లడించారు.నిందితుడు సలీం మాలిక్ బాధితులకు ఫోన్ చేసి, ఆరోగ్యశ్రీ కింద ఆసుపత్రి ఖర్చులు తిరిగి చెల్లిస్తామని నమ్మబలికేవాడని. ఆ తర్వాత ఒక లింక్‌ను పంపి, ఆ లింక్‌లో యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే డబ్బులు వారి అకౌంట్‌లో జమ అవుతాయని నమ్మించేవాడు,. బాధితులు ఆ లింక్‌ను ఓపెన్ చేసి పిన్ ఎంటర్ చేయగానే వారి ఖాతా నుండి డబ్బులు కోల్పోవడం జరిగిందని ఆలా

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలానికి చెందిన రాజిరెడ్డి నిందితుడి మోసానికి గురయ్యారని తెలిపారు.. రాజిరెడ్డి రూ. 46 వేల రూపాయలు,రూ.10000 వేల రూపాయలు ఖాతా నుండి మాయం కావడంతో మోసపోయానని గ్రహించి స్టానికి ముస్తాబాద్ ఎస్ ఐ , ఎస్.ఐ గణేష్ కు పిర్యాదు చేయగా ఎస్ ఐ కేసు నమోదు చేశారు.జిల్లాఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, జిల్లా సైబర్ టీమ్ ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బంది కిట్టు, గంగారెడ్డి, కానిస్టేబుల్ కాసిం బృందంగా ఏర్పడి సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని హైదరాబాద్‌లో పట్టుకున్నారు.

సలీం మాలిక్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఎన్ సీ ఆర్ పి పోర్టల్ లో నమోదైన 79 పిటిషన్లలో సుమారు రూ. 15 లక్షల వరకు మోసాలకు పాల్పడినట్లు,. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# అంచనాలు పెంచుతున్న మంచు మనోజ్ సినిమా టైటిల్



టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా "డేవిడ్ రెడ్డి" అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు. ఢిల్లీలో పెరిగాడు. ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే "డేవిడ్ రెడ్డి"లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు. సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. 21 టైటిల్ 'డేవిడ్ రెడ్డి'. ఇది 1897..1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా" అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు "డేవిడ్ రెడ్డి" అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో హిరోషిమా డే సెమినార్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 6 /అక్షరం న్యూస్ : రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు దశలో జపాన్ నగరాలైన హీరోషిమ మరియు నాగసాకి మీద అమెరికా అణు బాంబు ప్రయోగించటం జరిగినది06-08-1945న జపాన్ దేశంలోని హీరోషిమ నగరం మీద మొదట అణు దాడి జరిగినది మూడో రోజుల తర్వాత 09-08-1945 నాగసాకి నగరం మీద అమెరికా అణు బాంబును ప్రయోగించింది నాటి అణు యుద్ధంలో కొన్ని లక్షల మంది ప్రాణాలు కోల్పోగా మరి కొన్ని లక్షల మంది వికలాంగులుగా నిరాశ్రయులయ్యారు మానవజాతి చరిత్రలో అత్యంత దారుణమైన సంఘటన గుర్తు చేసుకుంటూ ప్రపంచ శాంతి కోసం ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం తరపున స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి బాలికలకు అణు దాడి వలన జరిగే నష్టాలను హిరోషిమా ఎదుర్కొన్న పరిస్థితుల మీద వ్యాసరచన పోటీలను నిర్వహించి మధ్యాహ్నం జరిగిన కార్యక్రమాలలో అణు దాడి వలన జరిగే నష్టాలతో సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించి వ్యాసరచనలో మొదటి ఐదు స్థానాల్లో వచ్చిన విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ అధ్యాపకులు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్ మరియు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ జాగృక్త దివాస్ నేరాలపై అవగాహన...



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 06 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లోని అక్షర స్కూల్ విద్యార్థులకు సైబర్ జాగృక్త దివాస్ లో భాగంగా సైబర్ క్రైమ్స్ పై తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు క్రెడిట్ కార్డ్స్ లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా మాయ మాటలు చెప్తూ డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని సీఐ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎల్ఎండి ఎస్సై శ్రీకాంత్ గౌడ్, అక్షర స్కూల్ ప్రిన్సిపిల్ విజయ భారతి, అక్షర స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరోసారి పర్యటిస్తా

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు మరోసారి పర్యటిస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు. బుధవారం రాత్రి రామగుండం ఎన్ టి పి సి లో ప్రైవేట్ హొటల్లో ఏర్పాటు చేసిన బిజెపి ఆత్మీయ సమ్మేళనం లో ఆయన పాల్గొన్నారు. సింగరేణి ఎన్టిపిసి ఆర్ఎఫ్సిఎల్ తో పాటు పలు పరిశ్రమలు కలిగిన ఈ ప్రాంతంలో మరోసారి ప్రత్యేకంగా వచ్చి సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ను సన్మానించారు. సింగరేణి బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో రాంచంద్రరావుకు సింగరేణి టోపీ తట్టచమ్మస్ ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని జిల్లా బిజెపి అధ్యక్షుడు సంజీవరెడ్డి సునీల్ రెడ్డి ఎస్ కుమార్, గోమాస శ్రీనివాస్, హనుమంతు గౌడ్ క్యాతం వెంకటరమణ జక్కుల నరహరి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి

భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు.

## ఎన్టిపిసి లో బీజేపీ రాష్ట్రాధ్యక్షుడికి ఘన సన్మానం ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 6: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ప్రాంతాన్ని సందర్శించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ను బుధవారం ఎన్టిపిసి షాల్లపల్లి రోడ్ లోని శ్రీమయి గ్రాండ్ హొటల్లో జరిగిన బిజెపి ఆత్మీయ సమావేశంలో ఎన్టీపీసీ బీఎంఎస్ సంఘం అధ్యక్షుడు బండారి కనకయ్య గారి నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా, ఎన్టీపీసీలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా వినతిపత్రం సమర్పించడం జరిగింది. కార్మికుల పట్ల న్యాయం జరగాలని కోరుతూ, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నేతలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ వర్కింగ్ అధ్యక్షుడు టీ. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి. పురుషోత్తం, ఉప ప్రధాన కార్యదర్శి హరిరాజి రెడ్డి, ఉపాధ్యక్షులు డి. రాజ్ కుమార్, అగ్గు అజయ్, ఈదునూరి కొమురయ్య, కార్యదర్శి పి. సందీప్, జి. తిరుపతి రెడ్డి, వ్యవస్థాపకులు లెక్కల పవన్, కంధ లోకానాథన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పై బీజేపీ స్పష్టంగా ఉంది..

- బీసీ రిజర్వేషన్ పేరుతో అందులో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు పెట్టి డ్రామాలు ... బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కె. రామచంద్ర రావు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డిల్లీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పార్టీ ఎంపీ లు, ఎమ్మెల్యే లు బీసీ రిజర్వేషన్ల పేరిట డ్రామాలు ఆడుతోందని, ఆ డ్రామాకు డైరెక్టర్ రాహుల్ గాంధీ, మిగతా వారంతా యాక్టర్లు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఎద్దేవా చేశారు. బుధవారం గంగానగర్ లోని బల్మూరి అమరేందర్రావు ఇంట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టినప్పుడు 10 శాతం ముస్లిం బిల్లును పెట్టలేదని అందుకే బీజేపీ లోని 8 మంది ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇదంతా హైదరాబాద్ పట్టణంలో ఎంఐఎం పార్టీకి 35 సీట్లను కేటాయించడం కోసమే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అంటూ బీసీ లకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. 10 శాతం ముస్లిం లకు కేటాయిస్తే బీసీ లకు వచ్చేది 32 శాతమేనని అందుకే బీజేపీ కేంద్రంలో ఈ బిల్లును వ్యతిరేకించడం జరుగుతుందని, 10 శాతం ముస్లిం ల రిజర్వేషన్ తీసివేస్తే అప్పుడు బీజేపీ సపోర్ట్ చేస్తుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి, రాష్ట్ర నాయకులు ఎస్.కుమార్, బల్మూరి అమరేందర్ రావు,వనిత, సోమారపు లావణ్య, రావుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

**ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల**

టీమ్‌ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాకింగ్స్?లో సత్తా చాటాడు. రీసెంట్?గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్?, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్?తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్? కెరీర్?లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్?లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్?లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్?లో 59వ ప్లేస్?లో ఉన్నాడు. ప్రసిద్ధ్?కు కూడా ఇదే కెరీర్? అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్?తో బుమ్రా టాప్?లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్?లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్?, 5 రెండో ఇన్నింగ్స్?) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్?లో ఓవరాల్?గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్? లోడ్ లేకుండా సిరాజ్? ఈ సిరీస్?లో అన్ని మ్యాచ్?లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్?లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్? విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్?సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆల్?రౌండర్ల లిస్ట్?లో టాప్?లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్?తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్?లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్?లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్?లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్?లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వరుసగా ఉన్నారు.

## 8వ వేతన సంఘంతో సిరాజ్ జీతం ఎంత?

భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత జట్టును ఓటమి అంచునుంచి విజయాలకు చేర్చిన కీలక ఆటగాళ్లలో హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిరాజ్ ఒకడు. ఈ ఫాస్ట్ బౌలర్ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో సిరీస్ లో భారత్, ఇంగ్లాండ్ రెండు జట్ల నుంచి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ముఖ్యంగా ఇండియా చివరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ సిరాజ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్‌ను ఓడించగలిగింది. ఇంగ్లాండ్‌పై సిరీస్ ఓటమిని తప్పించుకుని సగర్వంగా డ్రా చేసుకున్న తరువాత ఎటు చూసినా మహ్మద్ సిరాజ్ ట్రెండింగ్‌లో ఉన్నాడు. సిరాజ్ లైఫ్ స్టైల్, శాలరీ, అతడి గత ప్రదర్శనలకు సంబంధించిన రికార్డులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మహ్మద్ సిరాజ్ టీమిండియాకు చేస్తున్న సేవలు గుర్తించి అతనికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోస్ట్ ఇచ్చింది. భారత జట్టుకు అపూర్వ విజయాలలో కీలక ఆటగాడిగా ఉన్న సిరాజ్‌కు పదవి ఇవ్వడం గౌరవంగా భావిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఆ సమయంలో అన్నారు. బీసీఐ, ఐపీఎల్ ద్వారా సిరాజ్‌కు కోట్ల రూపాయల ప్యాకేజీ వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే డీఎస్పీ ఉద్యోగం ద్వారా సిరాజ్ ఎంత జీతం తీసుకుంటున్నాడు. త్వరలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, అతని జీతం ఎంత పెరుగుతుంది అని ట్రెండింగ్ అవుతోంది. తెలంగాణలో డీఎస్పీగా నెలకు 58,850 నుంచి 1,37,050 వరకు జీతం లభిస్తుంది. మహ్మద్ సిరాజ్‌కు సైతం అదే రీతిలో వేతనం అందుతుంది. దీంతో పాటు అతనికి ఇంటి అద్దె అలవెన్స్ , మెడికల్ అలవెన్స్, ట్రావెల్ అలవెన్స్, ఇతర అలవెన్సులు కూడా లభిస్తాయి. ఈ జీతం 7వ వేతన సంఘం కింద అందుకుంటున్నాడు సిరాజ్. దీనిలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు. త్వరలో దేశంలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ దాదాపు 2.57కి పెరగవచ్చు. దీనివల్ల సిరాజ్ వంటి డీఎస్పీ అధికారుల జీతంలో భారీగా పెరుగుదల ఉంటుంది. అప్పుడు సిరాజ్ కనీస జీతం 80,000 రూపాయల కంటే ఎక్కువ కావచ్చు. గరిష్ట వేతనం 1.85 లక్షలకు చేరుకుంటుందని సమాచారం. హైదరాబాద్ వీధుల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు మహ్మద్ సిరాజ్. నేడు భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్ ప్రయాణం ఒక సినిమా కథ కంటే తక్కువ కాదని అతడ్ని దగ్గర్నుంచి చూసిన వారు చెబుతారు. సిరాజ్ తండ్రి ఆటో డ్రైవర్, కాగా తల్లి సాధారణ గృహిణి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని తట్టుకుని నిలబడ్డాడు.